## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్


నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:152 | శుక్రవారం డిసెంబర్ 26 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## భీమవరం డీఎస్పీ జయసూర్యపై బదిలీ వేటు




అమరావతి: పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డీఎస్పీ ఆర్.జి.జయసూర్యపై ఫిర్యాదుల నేపథ్యంలో ప్రభుత్వం ఆయనపై బదిలీ వేటు వేసింది. జయసూర్యను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. భీమవరం నూతన డీఎస్పీగా రఘువీర్‌విష్ణు నియమితులయ్యారు. భీమవరం సబ్ డివిజన్ పరిధిలో పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని పలువురు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తెచ్చారు. కొందరి పట్ల పక్షపాతం చూపిస్తున్నారని, కూటమి నేతల పేర్లు వాడుతున్నారని వివరించారు. ఈ వ్యవహారంపై స్పందించిన పవన్.. ఎస్పీ అద్నాన్ నయీం అస్మికి ఫోన్ చేసి మాట్లాడారు. డీఎస్పీపై వెంటనే తనకు నివేదిక పంపాలని కోరారు. ఈ తరహా వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియజేయాలన్నారు. భీమవరం డీఎస్పీపై వచ్చిన ఆరోపణలను హోంమంత్రికి, డీజీపీకి తెలియజేయాలని తన కార్యాలయ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ నేపథ్యంలో డీఎస్పీ జయసూర్యను ప్రభుత్వం బదిలీ చేసింది.

# దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి



- వాజ్‌పేయ్ చొరవతోనే జాతీయ రహదారులకు మహర్దశ
- రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన
- వాజ్‌పేయ్ అంటే ఒక చరిత్ర...యుగపురుషుడు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి దివంగత ప్రధాని వాజ్‌పేయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం జాతీయ రహదారులపై తిరుగుతున్నామంటే ఆద్యుడు వాజ్‌పేయి అని కొనియాడారు. పీపీపీ విధానంలో దేశం అభివృద్ధి చెందుతుందని ఆలోచించి.. ఆచరణలో పెట్టిన వ్యక్తి వాజ్‌పేయి అని సీఎం వెల్లడించారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన వంటివి ఏర్పాటు చేసి సంపదను సృష్టించిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు. పేజి 2లో

## కేంద్రమంత్రి శిరాజ్‌కు చంద్రబాబు అల్పాహార విందు

వాజిపేయ్ విగ్రహావిష్కరణకు వచ్చిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సిఎం చంద్రబాబు అల్పాహార విందు ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గురువారం ఉదయం చేరుకున్నారు. పేజి 2లో

## అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను ఛేదించిన ఏపీ పోలీసులు




అమరావతి: అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను ఏపీ సీఐడీ పోలీసులు ఛేదించారు. కంబోడియా కేంద్రంగా జరుగుతున్న నేరాలను గుర్తించారు. ఈ కేసులో హెూ హుడే అనే విదేశీ నిందితుడిని పశ్చిమ బెంగాల్‌లో అరెస్ట్ చేసినట్లు సమాచారం. డైరెక్టరేట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్ సహకారంతో భారీ క్రైమ్ నెట్‌వర్క్‌ను సీఐడీ అధికారులు వెలుగులోకి తీసుకొచ్చారు. సైబర్ నేరాలకు వినియోగిస్తున్న 1400 సిమ్‌కార్డులను స్వాధీనం చేసుకున్నారు. పేజి 2లో

## పరిపాలనా దక్షత.. ఉన్నత విలువలు

అవే వాజ్‌పేయ్ ఉన్నత భావాలున్న నేత
101 జయంతి సందర్భంగా కిషన్ రెడ్డి నివాళి


2లో

# చింతామదురు వాణి న్యూస్ పెడితే....!!
# నీ మీద కేసు పెడతా...??


- “చింత మధురవాణి చేతిలో”.. మోసపోయిన బాధ్యతలుదే తప్పు అంటూ ముందు వున్నటవంటి సిఐ.. రిపోర్టర్ తో వాదించడం..!!
- కువైట్ లో సులేబియా మార్కాస్ సర్జన్ సెంట్రల్ జైలు నందు పొట్టి పాటి పవన్ కుమార్ ని అరెస్టు చేసి జైల్లో పెట్టారు సారు..!!
- మీరు రైల్వే కోడూరులో సిఐ గా ఉన్నన్ని రోజులు ఒక్కతూరు కూడా పొట్టి పాటి పవన్ కుమార్ ని తీసుకొచ్చి ఇంట్రాగేషన్ గాని..!! ఇన్వెస్టిగేషన్ గాని చేశారా సారు..!!
- నిజాన్ని నిర్భయంగా రాయగలిగే దమ్మున్న ఒకే ఒక పేపర్ జనసముద్రం న్యూస్ రాసిన ఆర్టికల్ నిజమైనది సారు..!!
- చింతామధురవాణి కుటుంబ సభ్యుల వలన కోట్లలో మోసపోయిన బాధ్యతలు గురించి న్యూస్ పెడితే మోసం చేసిన వాళ్లు అమాయకులు అంటూ అర డజను మంది రాజకీయ నాయకులు రిపోర్టర్ కి ఫోన్ చేయడం..!!
- ఇప్పటివరకు చింతామధురవాణి కేసు విషయంలో ఇన్వెస్టిగేషన్ జరుపుకుండానే కేసులు డైవర్ట్ చేస్తూ కాలం గడుపుతున్న ఆఫీసర్లు..!!


2లో..











# దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి

మొదటి పేజీ తరువాయి

ఈరోజు ఒక చరిత్ర.. ఒక యుగ పురుషుడు పుట్టిన రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం నాడు అటల్ - మోడీ సుపరిపాలన యాత్ర ముగింపు సభలో సీఎం మాట్లాడుతూ.. శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నరోజును.. ప్రజా రాజధాని, దేవతల రాజధాని అమరావతిలో జరుపుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేవతల రాజధాని ఏ విధంగా ఉందో ఊహించుకుంటున్నారన్నారు. అమరావతిని ప్రపంచం మొత్తం గుర్తు పెట్టుకునేలా చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రాంత రైతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని.. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 33వేల ఎకరాల భూమిని 29వేల మంది రైతులు ఒక్క రూపాయి తీసుకోకుండా ఇచ్చారని తెలిపారు. అటువంటి స్ఫూర్తిని ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి నమస్కారాలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. అమరావతిలో ఒక చరిత్రను సృష్టించే విధంగా వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈనెల 11 నుంచి అటల్ మోదీ సురిపాల యాత్రను ప్రారంభించారని తెలిపారు. అమరావతిలో 14 అడుగుల వాజ్‌పేయ్ విగ్రహాన్ని ఆవిష్కరించామని సీఎం తెలిపారు. శాశ్వతంగా ప్రజలకు గుర్తుండిపోయేలా ఈ స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. దేశానికి సుపరిపాల యాత్రను పరిచయం చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని.. అందుకే మోదీ డిసెంబర్ 25న గుడ్ గవర్నెన్స్ డేగా ప్రకటించారన్నారు. ఆరోజు వాజ్‌పేయి, నేడు మోదీ విలక్షణమైన వ్యక్తిత్వం, చరిత్రను తిరగరాసే నాయకత్వం వారిలో ఉందని చెప్పుకొచ్చారు. తనకు ఎప్పుడూ స్ఫూర్తిని ఇచ్చే నేత ఎన్టీఆర్ అని అన్నారు. దేశంలో యాంటీ కాంగ్రెస్ కోసం పని చేసిన నేతలు వాజ్‌పేయి, ఆ తర్వాత ఎన్టీఆర్ మాత్రమే అని తెలిపారు. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని నాడు కుట్రతో కూలిస్తే.. అండగా నిలబడిన వ్యక్తులు వాజ్‌పేయి, అద్వానీ మాత్రమే అని గుర్తుచేశారు. నేషనల్ ఫ్రంట్ పెట్టి చైర్మన్‌గా వాజ్‌పేయికు సహకరించిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. డిసెంబర్ 25న గ్వాలియర్‌లో సామాన్య కుటుంబంలో వాజ్‌పేయి పుట్టారని.. జనసంఘ్ బీజేపీ నుంచి 10 సార్లు ఎంపీ, రెండుసార్లు రాజ్యసభకు ఎంపిక అయ్యారని తెలిపారు. మంచి వక్తతో పాటు, అద్భుతమైన కవి, మానవతావాది వాజ్‌పేయి అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు తాను చాలా సన్నిహితంగా ఉన్నానని.. అటల్ పని చేసే ఆలోచనలు బాగా తెలిసిన వ్యక్తిని తానే అని తెలిపారు. విమానాల గురించి అడిగితే వెంటనే అనుమతులు ఇచ్చారని.. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు హైదరాబాద్‌లో వచ్చిందంటే అటల్ జీ కారణమన్నారు. దేశంలో లక్షా 46వేల కిలోమీటర్లు జాతీయ రహదారుల నిర్మాణం ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. ఆరోజు అణు పరీక్షలు చేస్తే డబ్బులు ఇవ్వమని అమెరికా ఆంక్షలు పెడితే.. తనకు దేశం ముఖ్యమని అణుపరీక్షలు చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని వెల్లడించారు. నాడు వాజ్‌పేయి కార్గిల్ యుద్ధం.. నేడు మోదీ ఆపరేషన్ సింధూర్ చరిత్రలో మిగిలి పోతాయన్నారు. దేశం జోలికి వస్తే ఖబడ్దార్ అని నిరూపించిన నాయకులు వాజ్‌పేయి, నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు. కొంతమంది నాయకులు శాశ్వతంగా స్ఫూర్తిని ఇస్తారని.... దేశం కోసం బతుకుతారని, దేశం కోసం ఆలోచిస్తారన్నారు. మరికొంత మంది నాయకులు మాత్రం స్వార్థం కోసమే ఆలోచిస్తారని.... స్వార్థం కోసమే పని చేస్తారని విమర్శించారు. ఈ భారతదేశం ఉన్నంత కాలం భారతీయుల గుండెల్లో ఉండే వ్యక్తి వాజ్‌పేయి అని స్పష్టం చేశారు. అందుకే అమరావతిలో విగ్రహం, స్మృతి వనం పెట్టుకున్నామని వివరించారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఎన్టీఆర్, వాజ్‌పేయి చేసిన సేవలు గుర్తుండిపోయేలా ఎన్డీఏ ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తుందని వెల్లడించారు. ప్రపంచంలో భారత్ దేశం 11వ స్థానంలో ఉంటే... మోదీ సారథ్యంలో నాలుగో స్థానంలోకి తెచ్చారన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో నెంబర్ వన్ దేశంగా తయారు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆ సత్తా, ఆ శక్తి నరేంద్ర మోదీకి ఉందన్నారు. ఆరోజు వాజ్‌పేయి, ఎన్టీఆర్.. దేశం కోసం ఆలోచించారని, తెలుగు జాతి కోసం ఆలోచన చేశారని.. నేడు మోదీ, తాను కలిసి దేశాన్ని, రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపే బాధ్యత తీసుకుంటున్నామని తెలిపారు.అమరావతిలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని.. ఇంకా గేర్ పెంచుతామన్నారు. ఐటీకి సంబంధించి సైబరాబాద్‌లో హైటెక్ సిటీని ఓపెన్ చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు. నేడు అమరావతిలో క్వాంటమ్ బిల్డింగ్‌ను త్వరలో ఓపెన్ చేసుకోబోతున్నామని చెప్పారు. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, అభివృద్ధికి మోదీ పూర్తిగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. మొన్నటి వరకు వెంటిలేటర్‌పై ఉన్న ఏపీ.. ఇప్పుడు తిరిగి కోలుకుని, నిలబడే పరిస్థితికి వచ్చామన్నారు. వాజ్‌పేయి చేసిన అభివృద్ధి, చూపిన దారి, స్ఫూర్తి, పీపీపీ ద్వారా సంపదను సృష్టించారని.. ఇప్పుడు ఏమీ తెలియని నాయకులు పీపీపీ గురించి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మెరుగైన సేవలు అందించాలన్నా.. సంపద సృష్టించాలన్నా.. ఉద్యోగాలు కల్పించాలన్నా.. పీపీపీ మోడల్ కరెక్ట్ అని అందరం చూశామన్నారు. కొంతమంది అబద్ధాలు ప్రచారం చేయడమే కాకుండా.. అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అయితే జైలులో పెడతామనే నాయకులు తయారయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద, ఆనందం, ఆరోగ్యం.. ఈ మూడు ప్రతిఒక్కరికీ అందించే దిశగా ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. ఆనాడు వాజ్‌పేయి, ఎన్టీఆర్ స్ఫూర్తి.. ఇప్పుడు తమకు పూర్తిగా సహకారం అందించే వ్యక్తి నరేంద్రమోదీ అని చెప్పుకొచ్చారు. ఈ స్ఫూర్తిని ఇంటింటికీ తీసుకు వెళ్లే బాధ్యత తీసుకోవాలని కూటమి నేతలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.

## అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను ఛేదించిన ఏపీ పోలీసులు

మొదటి పేజీ తరువాయి

కంబోడియాలో కాల్ సెంటర్లు ఏర్పాటు చేసిన నిందితులు.. విశాఖతో పాటు పశ్చిమ బెంగాల్, ఒడిశాలో సిమ్ బాక్స్ కేంద్రాలకు అనుసంధానం చేసినట్లు గుర్తించారు. వీటి ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. నెట్‌వర్క్ కాల్స్‌కు సర్వర్లు, సిమ్ కార్డులు ఎక్కడి నుంచి పనిచేస్తున్నాయనే విషయాలను ఆరా తీశారు. ఇతరుల ధ్రువపత్రాలతో భారీగా మ్యూల్ సిమ్ కార్డులు తీసుకుని సిమ్ బాక్స్‌లను ఏర్పాటు చేసినట్లు సీఐడీ అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంపై మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించనున్నారు.

## పరిపాలనా దక్షత..ఉన్నత విలువలు

మొదటి పేజీ తరువాయి

దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి మంచి వక్త, మంచి పరిపాలనా దక్షుడు, విలువలు కలిగిన మహా నేత అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనియాడారు.అటల్ జీ 101వ జన్మదినం సందర్భంగా దేశమంతా ఉత్సవాలు కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కేంద్రమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు . అనంతరం మాట్లాడుతూ.. ఒక్క ఓటు తేడా ఉంటే నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేసి ప్రధాని పదవిని తృణ ప్రాయంగా వదులుకున్న మహోన్నతమైన నేత అటల్ జీ అని అన్నారు. భారతదేశ రక్షణ కోసం ఎంతో కృషి చేసి సుపరిపాలన అందించిన నేత అని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ పేరుతో విద్యాలయాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేశారని చెప్పారు.. పేద ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యుదయం కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చిన నేత అటల్ అని అన్నారు. ఆయన ప్రసంగాలు, వ్యక్తిత్వం దేశ యువతకు మార్గదర్శిగా నిలిచాయన్నారు. పాకిస్తాన్ వెన్నుపోటు పొడిస్తే తిరిగి పాక్‌కు మూడు చెరువుల నీళ్లు తాగించి పాక్‌ను మట్టికరిపించిన ఘనత అటల్‌కు దక్కుతుందని చెప్పుకొచ్చారు. ఒక దేశం నుండి మరొక దేశానికి.. ఢిల్లీ నుంచి లాహోర్‌కు బస్‌లో వెళ్లిన మొదటి ప్రధాని మోదీ అని తెలిపారు. స్వర్ణ చతుర్భుజి పేరుతో దేశ వ్యాప్తంగా రోడ్ల విస్తరణ చేసిన ఘనత ఆయనది అని అన్నారు. దేశ ప్రగతిలో తనదైన ముద్ర వేసుకున్న మహానుభావుడన్నారు. దేశ యువతకు అటల్ జీ జీవితం ఒక స్ఫూర్తి అనితెలిపారు. నేడు వాజ్‌పేయికు యావత్ దేశం ఘనంగా నివాళి అర్పిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# కేంద్రమంత్రి శిరాజ్‌కు

## చంద్రబాబు అల్పాహార విందు

మొదటి పేజీ తరువాయి

తన నివాసానికి రావాల్సిందిన కేంద్రమంత్రిని సీఎం ఆహ్వానించారు. ఈ మేరకు ఉదయం సీఎం నివాసానికి చేరుకున్న కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ అల్పాహార విందులో పాల్గొన్నారు. అనంతరం ఇరువురు కలిసి అమరావతికి బయలుదేరి వెళ్లారు. రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో మాజీ ప్రధాని వాజ్‌పేయ్ కాంస్య విగ్రహాన్ని సీఎం, కేంద్రమంత్రి ఆవిష్కరించారు. అక్కడే వాజ్‌పేయి స్మృతి వనం ఏర్పాటుకు ప్రభుత్వం భూమిని కేటాయించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈరోజుతో అటల్ మోదీ సుపరిపాలన యాత్ర ముగియనుంది. బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నేతృత్వంలో ఈనెల 11 న ధర్మవరంలో ఈ యాత్ర ప్రారంభమైంది. ఇందులో భాగంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో సుపరిపాలన యాత్ర ద్వారా వాజ్‌పేయి విగ్రహాలను నేతలు ఆవిష్కరించారు. వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా నేడు 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయన పేరుతో ఏర్పాటు చేసిన స్మృతి వనాన్ని ప్రారంభించారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, పీవీఎన్ మాధవ్ కలిసి వాజ్‌పేయ్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.

# చింతామదురు వాణి న్యూస్ పెడితే....!!

# నీ మీద కేసు పెడతా...??

మొదటి పేజీ తరువాయి

అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ డిసెంబర్ 25 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోనే ఉర్లగడపాడు గ్రామపంచాయతీ కాపల్లి నివాసస్థుడు పొట్టి పాటి పవన్ కుమార్ ని కువైట్ నందు సెంట్రల్ జైల్లో వేయడం జరిగింది.. ఇతను చేసిన అరాచకాలు దుర్మార్గాలు కువైట్ దేశస్థులకు తెలిసి ఇతన్ని అరెస్టు చేసి కోర్టుకి హాజరు పరచడం జరిగినది వారి మాటల్లో తెలిసిందిమిటంటే వీరికి మాఫియా తో కూడా సంబంధాలు ఉన్నట్లుగా తెలిసింది ఇతను దాదాపుగా నాలుగు కోట్ల రూపాయలు(4,0000000/-) ఉండి డబ్బులు ద్వారా ట్రాన్సాక్షన్ చేసినట్టు చింతామదుర్వాణి అయిన వీళ్ళ అక్క ఈమెతో కలిసి ఈ పొట్టి పాటి పవన్ కుమార్.. ఎన్నో అరాచకాలు దుర్మార్గాలకు పాల్పడినట్లుగా విశ్వసనీయ సమాచారం...?? చింతామదుర్వాణి వీరి భర్త రామ సుబ్బారెడ్డి ఇటువంటి అవినీతిపరులని దుర్మార్గుల్ని మాఫియా తో సంబంధాలు ఉన్న వీళ్ళు ఇన్ని అరాచకాలు చేస్తున్న.. పట్టి పట్టనట్టు ఉన్న పోలీసు యంత్రాంగం...!! బాధితులకు, సామాన్యులకి ఏం న్యాయం చేస్తారు అంటూ బాధ్యులు చెప్పుకొస్తున్నారు కేసు పెట్టి ఆరు నెలలు అవుతున్న కనీసం అందులో పెట్టిన వాళ్ళని దర్యాప్తు కూడా చేయకుండా డబ్బులు కు పాల్పడి చింత మధురవాణి చేతులో దాదాపుగా రుద్రరాజు సుజాతమ్మ ఒక కోటి నాలుగు లక్షలు, (1,0400000/-) అనంతపురం వారికి ఒక కోటి 29 లక్షలు, (1,2900000) ఇచ్చి మోసపోయాము అని కేసు పెడితే పట్టి పట్టని టు వ్యవహరించిన సిఐ హేమ సుందర్ రావు.. దుర్మార్గులకి కొమ్ముకాస్తున్న రైల్వే కోడూరు పోలీస్ యంత్రాంగం... కనీసం బాధితులు వచ్చి వాపోతున్న వారికి కనీసము న్యాయం చేయాలి అని దొరికే లేని పోలీస్ యంత్రాంగం అంతేకాక రైల్వేకోడూరులో చింతామదురువాని నిజాయితీపరులని మోసపోయిన వారిదే తప్పంటూ ముందున్న సిఐ హేమ సుందర్ రావు బాధితులను పిలిపించి అనడం సబబుకాదు అంటూ రుద్రరాజు సుజాతమ్మ భర్త రుద్రరాజు బలరామరాజు వాపోతూ చెప్పుకొచ్చారు.. చింతామదుర్వానికి పొట్టి పాటి పవన్ కుమార్ వీరి దుర్మార్గాలకి సహాయపడిన టీచర్ అసోసియేషన్ కార్యదర్శి , మరియు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ వారి కుటుంబం మరియు ఇందులో ఒక మినిస్టర్ కూడా వీళ్ళకి కొమ్ముకాస్తున్నట్లుగా తెలుస్తుంది అంటూ బాధ్యులు చెప్పుకొస్తున్నారు, ఈ కొమ్ము కాస్తున్న ప్రతి ఒక్కరికి ఈ చింతామదురువాణి చేస్తున్న అరాచకాల్లో మరియు ఇల్లీగల్ పనుల్లో వీళ్ళందరూ కూడా భాగస్వామ్యం ఉన్నట్లుగానే తెలుస్తుంది అంటూ చెప్పుకొస్తున్నారు.. వీలె బినామీలు అన్నట్లుగా తెలుస్తుంది...?? దయచేసి హోమ్ మినిస్టర్ అనిత మేడం చొరవ తీసుకొని ఈ దుర్మార్గులకి తగిన శిక్ష పడేలా చేసి బాధితులకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాము ఇలాగే కొనసాగితే బ్రోకర్లు రాజ్యమేలుతున్నట్టు అవుతుంది.. ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారు అంటూ బాధితులు చెప్పుకొస్తున్నారు అంతేకాక వీరు చేసినటువంటి మోసాలు.. మోసపూరిత శ్రేష్ఠతలు, ఉద్యోగాల పేరుతో బయటి దేశాలకు పంపిస్తామని అనేక మంది వద్ద కోట్లలో డబ్బులు వసూలు చేయడంలోనూ మరియు మధు










ఇంపోర్టెడ్ %వ% ఎక్స్పర్ట్ పేరుతో వ్యాపారవేత్తలను మోసం చేయడంలోనూ చింతామదురు వాణి మరియు ఆమె భర్త రామ సుబ్బారెడ్డి.. తమ్ముడు పొట్టి పాటి పవన్.. వీరికి సహరించినా రాజకీయ నాయకులు, టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి మరియు రైల్వే కోడూరులో పొట్టి పాటిపవన్ కి అనుచరులుగా తిరుగుతూ ఆతను చేస్తున్న అనేక దుర్మార్గమైన పనులకు మీరు కూడా సహరిస్తూ ఉండడం..!! చాలా దుర్మార్గమైన పని. వీరి అందరినీ వీరి పేరు వీర్ల పేర్ల మీద ఉన్న ఆస్తులపైన్ని ఎంక్వయిరీ చేసి బినామీ పేర్ల కింద సీజ్ చేయాల్సిందిగా బాధితులు చెప్పుకొస్తున్నారు..

# క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోదీ



ఢిల్లీలోని కెథెడ్రల్ చర్చ్ ఆఫ్ రిడెంప్షన్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు . ఈ సందర్భంగా కొందరు క్రైస్తవులతో కలిసి ఆయన ప్రార్థనలు చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలను మోదీ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. దీనికి ముందు ఆయన ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు బోధనలు సమాజంలో సామరస్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఇక, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు సందేశం బలమైన సమాజాన్ని నిర్మిస్తోందన్నారు. యేసుక్రీస్తు బోధనలు శాశ్వత శాంతిని నెలకొల్పడంతో పాటు మానవుల మధ్య బంధాలను బలోపేతం చేస్తాయన్నారు.

## ఉమ్మడి ఎపిలో దోపిడీ పునరావృతం

కేసీఆర్ లక్ష మందితో సభపెడితే కృష్ణ జలాలపై శాసనసభలో తీర్మానం చేశారని చెప్పారు. బనకచర్లపై కూడా అంతే నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఎదిరించి ఉద్యమం చేపడతామంటే దిగి వచ్చారని అన్నారు. కృష్ణా నదికి చంద్రబాబు గండి కొట్టే ప్రయత్నం చేస్తున్నదని, ఇరిగేషన్ మంత్రి అవగాహన లోపంతో, తెలివి తక్కువ తనంతో 40 టీఎంసీలకు ఒప్పుకొని ఉత్తరం రాసిందని చెప్పారు.90 టీఎంసీల నీటిని మహబూబ్‌నగర్ రంగారెడ్డికు అందించేందుకు గతంలో 27 వేల కోట్లు ఖర్చుపెట్టామని, మిగిలిన పది శాతం పనులు పూర్తి చేయకుండా 40 టీఎంసీలకు ఒప్పుకుని మహబూబ్‌నగర్ రంగారెడ్డి జిల్లాలకు అన్యాయం చేసిందని జగదీశ్ రెడ్డి అన్నారు. కేసీఆర్ గంటపాటు నీళ్లపై జరుగుతున్న అన్యాయాన్ని వివరించాడని, అసలు విమర్శ చేయలేదని చెప్పారు. చంద్రబాబు, నరేంద్ర మోదీ రాష్ట్రాన్ని కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నరని ఆరోపించారు.మోదీ, చంద్రబాబులు రేవంత్‌రెడ్డి అవసరమని, ప్రజలకు అవసరం లేదని జగదీశ్‌రెడ్డి అన్నారు. మోదీ, చంద్రబాబుల కోసం ప్రజల గొంతు ఎండబెడతామంటే ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్.. ప్రభుత్వం తీస్తా అన్నారని, స్టేట్ ఫేలోస్ గురించి అన్నారని మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. రేవంత్ గురించి తాము కూడా నోటికొచ్చినట్లు మాట్లాడగలమని, కానీ ఆ భాషను తాము మాట్లాడమని అన్నారు. రేవంత్ రెడ్డిది కంపు నోరని, మురికి కాలువ కంపు కంటే అధ్వాన్నమని విమర్శించారు. రేవంత్‌కి ఏ కోశాన కూడా కేసీఆర్ స్థాయి కాదని జగదీశ్‌రెడ్డి అన్నారు. రేవంత్ కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోడని, ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చే మాటలు మాట్లాడుతున్నడని విమర్శించారు. ముఖ్యమంత్రి సోయి తెచ్చుకొని మాట్లాడాలని, సాధారణ ఎన్నికలు వస్తే ప్రజలే రేవంత్ రెడ్డిని బొందబెడ్తారని హెచ్చరించారు. కేసీఆర్ తీర్మానం సమాధానం చెప్పలేక బూతు మాటలు మాట్లాడుతుండని మండిపడ్డారు. కేసీఆర్ ప్రజల్లోకి వస్తుంటే భయం ఎందుకు..? దమ్ముంటే కేసీఆర్ ప్రశ్నకు సమాధానం చెప్పు అని సవాల్ చేశారు.నువ్వు, నీ పోలీసులు అధికారులతో ఎన్ని పన్నాగాలు పన్నినా టీఆర్ఎస్ కార్యకర్తలు అద్భుతమైన పోరాటంతో గెలిపొందారని జగదీశ్‌రెడ్డి అన్నారు. 'కేసీఆర్ నీ బండారం బయటపెడతాడని బూతులు మాట్లాడుతున్నవ్.. నువ్వు ఎంత దిగజారినా మేం ఆ స్థాయికి రామ' అని ఎద్దేవా చేశారు. దొంగ రాతలు రాస్తూ కుటుంబాలను ఇబ్బందులు పెడుతున్న మీకు ప్రజల చేతుల్లో శిక్ష పడుతుందని అన్నారు. రేవంత్‌రెడ్డి కేసీఆర్ ముందు నీ కుప్పి గంతులు మానుకో అని హెచ్చరించారు.

# ప్రజల సౌకర్యార్థం రోడ్ల ఏర్పాటుకు చర్యలు ,

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 25, 2025:

ప్రజల సౌకర్యార్థం చెన్నూరు నియోజకవర్గంలో అంతర్గత రహదారుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. గురు వారం మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పట్టణం దీపక్ నగర్ వార్డులో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం రహదారులు, అంతర్గత రహదారులు మురుగు కాలువల నిర్మాణం చేపట్టి దాదాపు 70 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా మందమర్రి పట్టణంలోని దీపక్ నగర్ లో 12 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో రోడ్లు, మురుగు కాలువలు,



విద్యుత్ స్తంభాల ఏర్పాటు కొరకు 18 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. స్మశాన వాటిక కొరకు సాంకేతిక అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, అంబేద్కర్ భవన్ నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, అమృత్ పథకం లో భాగంగా చెన్నూర్, క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీలలో 100 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లు కేటాయించడం జరిగిందని, అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మొదటి విడతలో ఇండ్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మరో విడతలో అర్హులకు అందించేందుకు చర్యలు



తీసుకుంటామని తెలిపారు. మందమర్రిలో బస్సు సౌకర్యంపై సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. మందమర్రిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, సి ఎస్ ఆర్, డి ఎం ఎస్ టి నిధుల ద్వారా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని, అమృత్ పథకం కింద ప్రతి ఇంటికి త్రాగునీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో రహదారులు, మురుగు కాలువలు, సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పదవికి మచ్చ తెస్తున్న రేవంత్ రెడ్డి ప్రవర్తన

**●కేటీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలి:**

**●బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ .**

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 25

తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నది రాష్ట్రాన్ని బాధ్యతగా పాలించేందుకు తప్ప, అసభ్య పదజాలంతో ప్రతిపక్ష నేతలను దూషించేందుకు కాదని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ . ఒక ప్రకటన లో పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ సంస్కారాన్ని పూర్తిగా మరిచి, వ్యక్తిగత స్థాయికి దిగజారి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే అత్యంత




దిగజారిన రాజకీయాలకు ఉదాహరణగా నిలుస్తాయని అన్నారు. ఇటువంటి మాటలు మాట్లాడే వ్యక్తి సీఎం హోదాలో ఉండటం తెలంగాణ ప్రజలకే అవమానమని. తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విభేదాలు సహజమే కానీ, అసభ్యతకు ఎలాంటి చోటు లేదని, ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి సంయమనం పాటిస్తూ గౌరవంగా బాధ్యతగా మెలగాలని తన పాలనా వైఫల్యాలు బయటపడకుండా ఉండేందుకు, ప్రజా సమస్యలపై ప్రశ్నలు రాకుండా చేయాలనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్ రెడ్డి ఈ విధమైన చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ బలహీన పాలనకు నిదర్శనమని అన్నారు. కేటీఆర్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, గత పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన నాయకుడని తెలిపారు. అలాంటి నాయకుడిపై సీఎం ఈ రీతిలో మాట్లాడి వారి చౌకబారు రాజకీయాలు రుజువు చేసుకున్నారని.సీఎం తన పదవికి తగిన గౌరవంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేటీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఖానాపూర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ భుక్య జాన్సన్ నాయక్ డిమాండ్ చేశారు.బి

## ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది,

**●తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద ,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 25, 2025:

ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం రహదారులు, అంతర్గత రహదారులు మురుగు



కాలువల నిర్మాణం కొరకు చర్యలు చేపట్టడం జరిగిందని, ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జైపూర్ మండలంలో బాబు జగ్జీవన్ రామ్ భవన్ నిర్మాణం కొరకు 25 లక్షల రూపాయలు మంజూరు చేసి త్వరలో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, షెడ్యూల్డ్ తెగల కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జైపూర్ మండలంలో మూసివేసిన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోగల నర్సరీ తిరిగి ప్రారంభించేందుకు సంబంధిత అధికారులతో



మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధికి అనేక అవకాశాలు కల్పించి మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో అవసరం ఉన్నచోట 20 లక్షల రూపాయల వ్యయంతో ఇందిరా మహిళా భవన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్ పెయ్ జన్మదిన వేడుకల్.

జన సముద్రం ప్రతినిధి శ్రీనివాస్.

ఆమనగల్ మున్సిపాలిటీ అటల్ బిహారీ వాజ్పేయి చౌరస్తాలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఆమనగల్ మున్సిపాలిటీ బిజెపి శాఖ

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి బిజెపి రాష్ట్ర నాయకుడు కండె హరి ప్రసాద్. వారు మాట్లాడుతూ దేశానికి సరికొత్త దశ, దిశను అందించిన మహోన్నత వ్యక్తి, ప్రధాని పదవికి వన్నె తెచ్చిన నిష్కళంక నేత, అజాత శత్రువు కీ శే.అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా వారికి చిత్రపటానికి పూలమాలలతో ఘననివాళి. అర్పించారు.



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ,ఆమనగల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య, జిల్లా కౌన్సిల్ నెంబర్ చెక్కల లక్ష్మణ్, పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, మాజీ కౌన్సిలర్స్ కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, శ్రీశైలం యాదవ్, బీజేవైఎం అధ్యక్షులు నాగిళ్ల సందీప్, జానయ్య,చంద్రయ్య, తోట మల్లేష్, బుచ్చయ్య, నరసింహ, వెంకట్, తోట ఆనంద్, వడ్డే రాజు, అశోక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# మదర్ థెరిసా సేవాసదనం నందు ఘనంగా మచ్చా యోక్షిత పుట్టినరోజు వేడుకలు

**●మదర్ థెరిసా సేవాసదనం కు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు బియ్యం వంటనూనె మరియు పండ్లు వితరణ**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 25,

ఈరోజు మధిర మునగాల కృష్ణాపురం వాస్తవ్యులు శ్రీ మచ్చా శరత్ మరియు శిరీష ల ముద్దుల తనయ చిరంజీవి మచ్చా యోక్షిత పుట్టినరోజు మదర్ థెరిసా సేవాసదనం నందు ఘనంగా జరుపుకున్నారుకుటుంబ సభ్యులైన నానమ్మ మచ్చా నాగమణి పెద్దమ్మ పెదనాన్న బాబాయిలు పిన్నిలు స్నేహితులు మరియు సామినేని శ్రీకాంత్ గారు పాల్గొని 6 వ ఏట అడుగుపెడుతున్న చిన్నారి యొక్షితను దీవించారు ఆశ్రమ నిర్వాహకులు చిరంజీవి యోక్షిత చే జన్మదిన కేక్ ను కట్ చేయించి ఆశ్రమం లో ఉన్న మానసిక దివ్యాంగ పిల్లలు ఆనందం గా అందించారు



అనంతరం చిరంజీవి యోక్షిత మేనమామ గారైన సామినేని శ్రీకాంత్ గారు అన్నదానం నిర్వహించి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు బియ్యం వంటనూనె మరియు పండ్లు వితరణ చేశారు మదర్ థెరిసా సేవాసదనం నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేసి మచ్చా యోక్షిత కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ సామినేని శ్రీకాంత్ గారికి మరియు చిన్నారి తల్లిదండ్రులు అయిన శరత్ శిరీషా లకు ధన్యవాదాలు తెలిపారు

## కేంద్ర ప్రభుత్వ న్యాయవాదులుగా దేవరపల్లి సుబ్రహ్మణ్యం, పల్లపోతు కృష్ణారావు లు నియామకం

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...

ఖమ్మం జిల్లా మధిర పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాదులు దేవరపల్లి సుబ్రహ్మణ్యం మరియు పల్లపోతు కృష్ణారావు లను కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదులుగా నియమిస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేశారు. వారు ఈ పదవిలో మూడు సంవత్సరాలు పాటు కొనసాగుతారు. సీనియర్ న్యాయవాదులు దేవరపల్లి సుబ్రహ్మణ్యం, పల్లపోతు కృష్ణారావు లు కేంద్ర ప్రభుత్వ న్యాయవాదులుగా నియామకం కావడం పట్ల పలు రాజకీయ పార్టీ నేతలు, అధికారులు, న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.



## మధిర సేవాసమితి వారి క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..

క్రిస్టమస్ పండుగ సందర్భంగా మధిర సేవాసమితి ఆధ్వర్యంలో పండుగ శుభాకాంక్షలు.

మధిర సేవాసమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు మాట్లాడుతూ, ప్రేమ, శాంతి, త్యాగానికి ప్రతీక అయిన క్రిస్టమస్ అందరికీ సుఖశాంతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఏసుక్రీస్తు బోధనలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందించాలన్నారు.మతాలకు అతీతంగా అందరూ ఐక్యతతో జీవించాలని పిలుపునిచ్చారు.పేదల సేవే నిజమైన పండుగ ఆచరణ అని పేర్కొన్నారు.సేవా కార్యక్రమాల ద్వారానే క్రిస్టమస్ స్ఫూర్తి నిలుస్తుందన్నారు.సమాజంలో ప్రేమ,కరుణ పెరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచించారు.అందరికీ ఆరోగ్యం,ఆనందం,సమృద్ధి కలగాలని కోరారు.



# మీ గెలుపు మీ గ్రామ ప్రజలది వారి నమ్మకాన్ని వమ్ముచేయకండి

**నూతనంగా గెలిచిన సర్పంచ్ , ఉపసర్పంచ్ లను సన్మానించిన భూక్యా జాన్సన్ నాయక్**

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 25

ఖానాపూర్ నియోజకవర్గం కడం మండలం పాత మద్దిపడగ గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ గా పంజాల శకుంతల రామగౌడ్,ఉప సర్పంచ్ దాసరి రమణయ్య గెలుపొందడంతో వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు మీపై ఉన్న నమ్మకంతోనే మిమ్మల్ని గెలిపించారు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికై పాటుపడాలని తెలియజేశారు.వారితోపాటు వార్డ్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్ది పడగ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# కనుమరుగవుతున్న వడ్రంగి వృత్తి కళకు జీవం పోస్తున్న నాగుల మల్యాల వెంకటేశం

- బెడ్ కం కుర్చీ తయారు చివరి దశలో
- చెక్కతో వివిధ వస్తువులు తయారీ
- కట్టెతో కళాఖండాల తయారీ

జనసముద్రం న్యూస్ : డిసెంబర్ 25 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)





పూర్వకాలంలో గ్రామాల్లో చాలా వరకు వడ్రంగి లేనిదే గృహ నిర్మాణాలు జరిగేవి కావు వ్యవసాయ వస్తువులతో సహా ఎలాంటి పనిముట్లు అయినా గృహ నిర్మాణాలకైనా అవసరమయ్యే వ్యక్తి వడ్రంగి అలాంటి వడ్రంగి చేసే పనిముట్ల ద్వారా వ్యవసాయం గృహ నిర్మాణాలు ఇతర చాలా రకాల వస్తువులు తయారీ అనేది జరిగేది. నిత్యజీవితంలో అలాంటి వస్తువుల ద్వారా జీవనశైలి జరిగేది. నాడు ఈ వడ్రంగి వృత్తిని నమ్ముకొని గ్రామాల్లో చాలా కుటుంబాలు జీవనం సాగించేవి. నేడు క్రమ క్రమంగా రాను రాను ఈ వృత్తి కనుమరుగవుతున్న పరిస్థితులు గ్రామాల్లో కనిపిస్తున్నాయి. అందుకు కారణం రెడీమేడ్ గా తయారై షాపుల్లోకి వస్తున్న వస్తువుల కారణంగా అంతే కాకుండా మారిన జీవనశైలి పెరిగిన ఖర్చుల కారణంగా ఆదాయ మార్గాల కొరకు ఇతర పనులు చేస్తూ వలస వెళ్లడం వలన గ్రామాల్లో వడ్రంగి వృత్తికి ఆదరణ కరువైంది. ఇలాంటి వడ్రంగి వృత్తిలో సుమారుగా 40 - 50 సంవత్సరాలుగా వడ్రంగి వృత్తిని నమ్ముకొని వడ్రంగి వృత్తి కళను భవిష్యత్తు తరాలకు చూపిస్తున్న వ్యక్తి నాగుల మల్యాల వెంకటేశం పెద్దపల్లి మండలంలోని రంగాపూర్ గ్రామంలో నివాసం ఉంటూ గ్రామ ప్రజలకు అన్ని రకాల వస్తువులను సృజనాత్మకతతో తయారు చేస్తూ ప్రజలను అబ్బురపరుస్తుంటాడు. అసలు ప్రస్తుతం ఇప్పుడు గ్రామాల్లోనే వడ్రంగి వృత్తిపై ఆధారపడే వారు లేని సమయంలో రంగాపూర్ గ్రామ ప్రజలకే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో చుట్టుపక్కల మండలాల్లోకి వెళ్లి వడ్రంగికి సంబంధించిన అన్ని రకాల పనులను చేసి వస్తాడు. ఇప్పుడు తయారు చేసిన ఫోటోలో కనిపిస్తున్న వస్తువు ఏంటంటే బెడ్ కమ్ కుర్చీ యూట్యూబ్ వీడియోలో చూసిన మాదిరిగా పడుకునేటప్పుడు బెడ్ లాగా కూర్చునేటప్పుడు కుర్చీ గా సమయాన్ని బట్టి మడిచి పెట్టే విధంగా టీవీలలో యూట్యూబ్లలో మనం చూసే ఉంటాం. అలాంటి బెడ్ కం కుర్చీ ని చెక్కలతో తయారు చేస్తున్నారు. ఈ వస్తువుపై రంగాపూర్ గ్రామ ప్రజలు మాట్లాడుతూ వడ్రంగి వృత్తిలో మనిషి నిత్య జీవితంలో పనికివచ్చే కొత్త కొత్తగా వస్తువులు తయారు చేయడంలో నాగుల మల్యాల వెంకటేశం తర్వాతనే ఎవరైనా అంటూ గ్రామస్తులు చమత్కరిస్తున్నారు.

# దంత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలి.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- గురువారం జిల్లా ఆసుపత్రిలో దంత వైద్య చికిత్స చేయించుకున్న జిల్లా కలెక్టర్

జనసముద్రం న్యూస్ : డిసెంబర్ 25 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)



ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న దంత వైద్య సేవలను అవసరమైన ప్రజలు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. దంత సమస్యలతో కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ శస్త్ర చికిత్స (రూట్ కెనాల్) చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గత కొంతకాలంగా పంటి నొప్పితో బాధపడుతున్నానని, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న దంత వైద్య నిపుణుల సూచన మేరకు నేడు తనకు రూట్ కేనాల్ ట్రీట్మెంట్ విజయవంతంగా జరిగిందని కలెక్టర్ తెలిపారు. దంతాలను పీకే స్థాయి నుంచి ఇప్పుడు దంతాలను కాపాడే సూపర్ స్పెషాలిటీ దంత వైద్య సేవలు నిర్వహించే స్థాయికి ప్రభుత్వ ఆసుపత్రులు ఎదిగాయని, జిల్లా కలెక్టర్ గా తాను, స్థానిక ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధుల నిరంతర పర్యవేక్షణ కారణంగా ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. వివిధ విభాగాల్లో క్లిష్టమైన ఆపరేషన్లు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహిస్తున్నారని, రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఆసుపత్రిగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, జిల్లా ప్రజల సైతం ఆస్పత్రి అందించే విస్తృతమైన వైద్య సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ రూట్ కెనాల్ శస్త్ర చికిత్సలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సత్య అన్వేష్ డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ సుష్మితరావు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గం నుంచి ప్రజాప్రతినిధులుగా ఎదిగిన వారికి ఘన సన్మానం

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 26
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్
నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి










సూర్యాపేట జిల్లా భవన నిర్మాణ రంగంలో విశిష్ట సేవలు అందించిన తాపీమేస్త్రి అమరారపు వెంకటేశ్వర్లు మఠంపల్లి మండలం, పెదవీడు గ్రామంలో సర్పంచ్‌గా ఎన్నిక కావడం పట్ల శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. సంఘం నాయకులు, కార్యకర్తలు ఆయనకు పులమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

నిర్మాణ రంగం నుంచి ప్రజా ప్రతినిధులుగా ఎదిగి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన వారిని కూడా ఈ సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు.

విజయం సాధించిన ప్రజా ప్రతినిధులు:

మఠంపల్లి మండలం, పెదవీడు గ్రామ సర్పంచ్ – అమరారపు వెంకటేశ్వర్లు (తాపీ మేస్త్రి) రెండవ వార్డ్ సభ్యులు – సయ్యద్ వహాబ్ (సెంట్రింగ్) మూడవ వార్డు సభ్యులు – మదర్ సాహెబ్ (సెంట్రింగ్ మేస్త్రి)

హుజూర్‌నగర్ మండలం, లక్కవరం ఉప సర్పంచ్ – కస్తాల శాంతయ్య

లింగగిరి గ్రామం, 2వ వార్డు సభ్యురాలు – షేక్ అమీనా

లింగగిరి గ్రామం, 3వ వార్డు సభ్యుడు – షేక్ శంషుద్దీన్ (తాపీ మేస్త్రి)

గరిడేపల్లి మండలం, రాయినిగూడెం గ్రామం 10వ వార్డు సభ్యుడు – కంపాటి రాజు (పెయింటర్) లకు సన్మాన కార్యక్రమం హుజూర్‌నగర్ పట్టణంలోని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో జిల్లా నాయకుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.

సమావేశంలో సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ మాట్లాడుతూ, నిర్మాణ రంగంలో శ్రమిస్తూ ప్రజా నాయకులుగా ఎదిగిన కార్మికులను అభినందించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కీలక సూచనలు చేస్తూ, డ్రైనేజీలు, రోడ్లు, మార్గాల సంరక్షణ మరుగుదొడ్లు, కమ్యూనిటీ హాళ్లు ఇతర భారీ అభివృద్ధి పనులు రాష్ట్ర బడ్జెట్‌లో పొందుపరిచి, ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులను కోరారు.

ఈ సందర్భంగా సర్పంచ్ అమరారపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ%

%"నన్ను గెలిపించిన ప్రజలకు ఎల్లప్పుడూ సేవలో ఉంటాను. గ్రామ సంక్షేమం, అభివృద్ధి కోసం నా వంతు సహకారం అందిస్తాను. అలాగే నిర్మాణ కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ముందుంటాను" అని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ బాలాజీ నాయక్, జిల్లా కన్వీనర్ ములకలపల్లి పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి కొమర రాజు, ఉపాధ్యక్షులు పల్లపు రామకృష్ణ, ఉపతల వెంకన్న, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి తురక నరేష్, కోశాధికారి అమరాబోయిన నాగేంద్రబాబు, అలాగే కలకొండ వీరస్వామి, యమాల శ్రీను, కొత్తపల్లి శ్రీను, శీలం సైదులు, మహమ్మద్ బాబా, పెదకాసు సారయ్య తదితర సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సి సి ఓ సి ప్రెసిడెంట్ ఉదయ్ బాబు ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ కేక్ కటింగ్

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 26
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్
నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి



కౌండిన్య ఫంక్షన్ హాల్ హుజూర్ నగర్ లో తెలంగాణ ప్రభుత్వం క్రైస్తవుల కొరకు ఎర్పాటు చేసి న ప్రేమ విందు కార్యక్రమం విజయవంతం గా జరిగింది ముఖ్య అతిదులు గా ఆర్డీవో శ్రీనువాసు లు గారు హుజూర్ నగర్ ఎం ఆర్ ఓ బి కవిత గారు మరియు అన్ని మండలాల ఎం ఆర్ ఓ లు ప్రజాప్రతినిధులు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర సెక్రటరీ ఎరగని నాగన్న గౌడ్ గారు టౌన్ అధ్యక్షులు మల్లికార్జున్ గారు మాజి మున్సిపల్ చైర్మన్ డి శ్రీనివాస్ గారు మరియు ప్రముఖులు హజరైనారు ఈ కార్యక్రమానికి సి సి ఓ సి ప్రెసిడెంట్ కె జె ఉదయ్ బాబు గారు అద్యక్షత వహించారు చెప్పు

సి సి ఓ సి సెక్రటరీ టి సుధాకర్ గారు ట్రెజరర్ జి డెవిడ్ రాజు గారు వైస్ ప్రెసిడెంట్ ఊటుకూరి రాజు గారు మీడియా కన్వీనర్ మేడి ఫాల్ గారు మరియు కమిటీ సబ్యులు గ్రీటింగ్స్ తెలియచేశారు అన్ని మండలాలనండి ఈ కార్యక్రమానికి క్రైస్తవ సొదరులు హజరైనారు

# క్రిస్మస్ పండగను మతసామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలి ,

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్
డిసెంబర్ 25, 2025:






క్రిస్మస్ పండుగను ప్రజలందరూ మతసామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాలోని సోమగూడెంలో గల కల్వరి చర్చ్ లో ఏర్పాటు చేసిన వేడుకలకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ ప్రజలు ప్రతి పండుగను మత సామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని, ఈ నేపథ్యంలో క్రిస్మస్ పండుగకు హాజరు కావడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా పేదలకు సహాయం చేయాలని, వారికి చేయూత అందించి అభివృద్ధిలోకి తీసుకురావాలని, ప్రజా సేవ చేయడం అదృష్టంగా భావించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు అర్హులైన నిరుపేదలకు అందే విధంగా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగానికి ప్రతీక అని, ప్రతి చర్చ్ కు పెయింటింగ్, విద్యుత్ దీపాలంకరణ కొరకు 30 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జీసస్ ప్రవచనాలు ఆచరణీయం

## తాండూర్ర్ నజరేతు చర్చి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చీఫ్ వీప్ మహేందర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (డిసెంబరు 26)





తాండూర్ పట్టణం రాజీవ్ కాలనీ లోని నజరేతు చర్చ్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర,సోదరిమనులకు తెలంగాణ శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు యేసుక్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలనీ,అందరు సంతోషంగా ఉండాలనీ ప్రేమా భవాన్ని,సేవా తత్పరతను క్షమాగుణాన్ని బోదించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు ఆత్యంతం సంతోషమైన రోజని అన్నారు. అనంతరం నిరుపేదలకు,వృద్ధులకు చీరలు,దుప్పట్లు పంపిణీ చేసి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి పాస్టర్ అశోక్ కి తినిపించారు. పాస్టర్ అశోక్ చీఫ్ వీప్ మహేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు గడ్డలి రవీందర్,బీదర్ రాజశేఖర్, అబ్దుల్ ఖవి,బిర్కెట్ రఘు, భగవాన్,శివానంద్ మడపతి, అగ్గనూర్ సంకేత్,సిద్ధూ అయ్యా, కాంతు మరియు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ శాంతిని, సహనాన్ని,క్షమాగుణాన్ని నేర్పుతుంది

## తాండూరులో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (డిసెంబరు 26)






తాండూరు పట్టణంలోని మెథడిస్ట్ చర్చ్,మిరకల్ గాస్పల్ చర్చ్ మరియు రాజీవ్ కాలనీలో క్రైస్తవ సోదర,సోదరీమణులతో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని, క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరికీ క్రిస్మస్ పర్వదిన శు భాకాంక్షలు తేలిపారు. ఈ పవిత్ర మాసంలో ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది క్రిస్టియన్ లు ఈ పండగ జరుపుకుంటారని అన్నారు. ఏసు ప్రభువు ఎంతో మంచి సందేశాన్ని ప్రపంచానికి అందించారని,ప్రేమా భావాన్ని,సేవాతత్పరతను, క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజని అన్నారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని,అందరూ సంతోషంగా ఉండాలని అన్నారు. పెద మహిళలకు వస్త్రాలు పంపిని చేసారు. అనంతర%శీ% పాస్టర్లు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలో డిసిసి వికారాబాద్ జిల్లా అద్యక్షులు జాదవ్ ధారాసింగ్, ఎంసి ఛైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హబీబ్ లాలా,మాజి కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్,రాము,తాండూరు ఏ బ్లాక్ పార్టీ అధ్యక్షుడు లోంక నర్సిములు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు అంకిత్ అనురాగ్ సీనియర్ నాయకులు యువనాయకులు తధితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శనీయం

**●ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, సర్పంచ్ గుర్రం కేశవులు**

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, సర్పంచ్ గుర్రం కేశవులు అన్నారు. ఏసుప్రభు ప్రపంచానికి శాంతి సందేశం అందించారని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని ఎంబీ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కుల మతాల అతీతంగా పండుగలు జరుపుకోవాలని ఈ సందర్భంగా కేశవులు ఆకాంక్షించారు. పాస్టర్స్ బాలరాజ్, రాజు, మనోహర్, చర్చి అధ్యక్షులు పంతు నాయక్, కార్యదర్శి పురుషోత్తం లతో కలిసి క్రిస్మస్ కేక్ ను కేశవులు కట్ చేశారు. క్రిస్టియన్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల పండుగలను అధికారికంగా ఘనంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ల సహకారంతో ఆమనగల్లు పట్టణాన్ని ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ సందర్భంగా పాస్టర్స్ క్రిస్మస్ సందర్భంగా కేశవులను సత్కరించారు. కార్యక్రమంలో సునీల్, సుభాష్, శ్రీను నాయక్,



# మేడారం లో దుపట్ల పంపిణీ

జన సముద్రం తాడ్వాయి ప్రతినిధి దుబాసి సుధాకర్ Dec 25

రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారి ఆదేశాల మేరకు.......

శ్రియ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ (సాఫ్ట్వేర్ కంపెనీ) వారి ఆధ్వర్యంలో దుప్పట్లు , స్వెట్టర్స్ పంపిణీ చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి గారు , మేడారం సర్పంచ్ పీరీల భారతి- వెంకన్న గారు...

ఫౌండర్ వారి పేర్లు:- బుర్ర వినోద్ కుమార్ ఐటి సీఎస్ఆర్ అడ్వైజర్ , బోనకుర్తి సాయి కుమార్ గారు , రంగరి రవి కుమార్ గారు....

ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి గారు మాట్లాడుతూ ....

మేడారం ప్రాంతంలో చలితీవ్రత ఎక్కువ ఉన్నందున మంత్రీ వర్యులు సీతక్క గారి , శ్రియ ఇన్ఫోటెక్క్ సాఫ్ట్ వెర్ కంపని వారి సహకారంతో 200 మంది వృద్ధులకు ఒక్కొక్కరికి బ్లాంకెట్ , స్వెట్టర్ పంపిణీ చేస్తున్నామని అన్నారు.



అనంతరం ఫౌండేషన్ వారికి , మంత్రీ సీతక్క గారికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ , మాజీ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి , మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్ ,తాడ్వాయి మండలం యూత్ కాంగ్రెస్ దుబాసి సుధాకర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గడిగ అనీల్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రానా రమేష్ , ఉపసర్పంచ్ ఆలకుంట వనిత - కృష్ణ , బీసీ సెల్ మండల అధ్యక్షులు యాషాడపు మల్లయ్య , వార్డు మెంబర్ సభ్యులు సిద్ధబోయిన జనార్దన్ ,



అటం శైలజ , గుమ్మడి సత్యం , సిద్ధబోయినా పద్మ , నాలి సావిత్రి , సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్ , మండల యువజన నాయకులు అట్టం రమేష్ , సిద్ధాబోయిన వెంకటేష్ , జంగా వెంకటేష్ , చర్ప రవీందర్ , గజ్జల నారాయణ , సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్ , మేడారం సోషల్ మీడియా ఇన్చార్జి గజ్జల రాకేష్ , తదితర నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి... ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (డిసెంబర్ 25)

క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి అన్నారు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల పట్టణ వివేకానంద మినీ స్టేడియంలో జగిత్యాల జిల్లా ఫోటోగ్రాఫర్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ - 2 ముగింపు కార్యక్రమానికి హాజరై గెలుపొందిన విజేతలకు చెక్కు తో పాటు, బహుమతులు ప్రధానం చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటమి సహజం.నేటి బిజి జీవన విధానం లో క్రీడలు మానసిక ఉల్లాసం,ప్రశాంత ను




చేకూరుస్తాయి.

ఫోటో గ్రాఫర్ వారి బిజి జీవన శైలి లో క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి,ఐక్యతగా ఉండి సంఘం బలోపేతానికి కృషి చేయటం అందరికీ ఆదర్శం.

ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ కు అన్ని రకాలుగా మద్దతుగా ఉంటానని అన్నారు ఎమ్మెల్యే.




ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్ ఆడువాల లక్ష్మణ్, బాల ముకుందం ,రూరల్ మండల సర్పంచుల పోరం అధ్యక్షులు కట్ట రాజేందర్, లావుడ్యా సురేందర్ నాయక్, చిత్రం మారుతి,శ్రీనివాసరావు, గంగాధర్,హరీష్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమ్రోగిన పాత తాండూర్ మణికంఠ ఆశ్రమం

**●మహా పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**●మారుమ్రోగిన అయ్యప్ప స్వాముల భజన కీర్తనలు**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (డిసెంబరు 26)

తాండుర్ పట్టణంలోనిపాత తాండూర్ శ్రీ వెంకటేశ్వర దేవాలయం,మణికంఠ ఆశ్రమంలో అయ్యప్ప మాలధారణ స్వాముల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్నీ నిర్వహించారు.అయ్యప్ప స్వామిని కీర్తిస్తూ అయ్యప్ప



స్వాములు భక్తులు భజన కీర్తనలతో శరణు గోషను మారు మ్రోగించారు.అనంతరం స్వామి వారి పల్లకి సేవ నిర్వహించారు.ఈ మహా పడి పూజా కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి,తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతర%శీ% మణికంఠ ఆశ్రమ



స్వాములు చీఫ్ వీప్,ఎమ్మెల్యే ని సన్మానించారు ఇట్టి మహా పడిపూజ కార్యక్రమం లో ఎంసి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, డిసిసి మాజీ సభ్యులు,పట్లోళ్ల నర్సిములు, భద్రేశ్వర ఆలయ చైర్మన్ కిరణ్ గురు స్వాములు సంగమేశ్వర్,శాంతు,శేఖర్, గోవింద్,ప్రభు,వెంకట్, ప్రకాష్,ఫణిందర్,రాము, సీనియర్ నాయకులు గడ్డలి రవీందర్,బీదర్ రాజశేఖర్,అబ్దుల్ ఖవి, బిర్కెట్ రఘు, భగవాన్,ఉద్దాండాపూర్ విట్టల్,శివానంద్ మడపతి, అగ్గనూర్ సంకేత్,సిద్ధూ అయ్యా మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనానికి విఫలయత్నం.

కరకగూడెం, డిసెంబర్ 25, జన సముద్రం న్యూస్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కరకగూడెం మండల పరిధిలోని మోతే గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనానికి జరిగిన ప్రయత్నం స్థానికంగా కలకలం రేపింది.గురువారం గుర్తు తెలియని దుండగులు వ్యవసాయ క్షేత్రంలోని ట్రాన్స్‌ఫార్మర్‌ను విడదీసి లోపల ఉండే విలువైన రాగి వైరును అపహరించేందుకు ప్రయత్నించారు.పొలాల వద్ద అనుమానాస్పద కదలికలను గమనించిన రైతులు వెంటనే పోలీసులకు, విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు, విద్యుత్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అధికారుల రాకను ముందే పసిగట్టిన దొంగలు చీకటిని



ఆసరాగా చేసుకుని అక్కడి నుంచి పరారయ్యారు.ఈ ఘటన నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు రైతులకు పలు కీలక సూచనలు చేశారు. రాత్రి సమయాల్లో పొలాల వద్ద ఉండే ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద తచ్చాడుతూ కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా విద్యుత్ ఏఈకి సమాచారం అందించాలన్నారు.గ్రామస్తుల సహకారం ఉంటేనే ఇలాంటి చోరీలను అరికట్టడం సాధ్యమని అధికారులు పేర్కొన్నారు. రైతులు సకాలంలో స్పందించడం వల్ల ప్రభుత్వ ఆస్తి చోరీకి గురికాకుండా తప్పిందని అధికారులు వారిని అభినందించారు. ప్రస్తుతం పోలీసులు పరారైన దుండగుల కోసం గాలిస్తున్నారు.

# విస్డం పాఠశాల విద్యార్థుల ప్రతిభ

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 25)

వేములవాడ రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు కరీంనగర్ లో ఈనెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగే 72వ కబడ్డీ పోటీలకు వేములవాడకు చెందినటువంటి విస్డం స్కూల్ విద్యార్థినిలు కే.శ్రీనిధి. ఆర్.రిషిక ఎంపికైనట్టు పాఠశాల కరస్పాండెంట్ చెన్నమనేని చందు తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు పట్టణంలోని పలువురు ప్రముఖులు ఆ విద్యార్థిని లను అభినందించారు భవిష్యత్తులో క్రీడల్లో విద్యార్థులు మరింతగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పి ఈ టి చంద్రశేఖర్. డైరెక్టర్లు ఏ.రాకేష్,జి.అనిల్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..




# పరశురామునిగా భక్తులకు దర్శనం ఇచ్చిన భద్రాద్రి రాముడు.

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 25 టెంపుల్ టౌన్ భద్రాచలం.

ముక్కోటి ఏకాదశి దశావతార మహోత్సవాల సందర్భంగా గురువారం పరశురామునిగా భక్త జనావళికి దర్శనం ఇచ్చాడు భద్రాద్రి రాముడు.దేశాలను పాలించే మహారాజులు తాము పాలకులము అనే గర్వంతో తమ ఇష్టారాజ్యంగా పాలన సాగిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభువుల నిరంకుశ పరిపాలనను చూసి పరశురాముడు అగ్నిహోత్రునిగా మారి నిరంకుశ పరిపాలకులపై 21సార్లు పరశువు చేత భూని దుష్ట పరిపాలకులపై దండయాత్ర చేసి అమాయక ప్రజలను శిక్షలకు గురి చేసిన రాజులను తీవ్రంగా దండించాడు పరశు రాముడు.దీంతో దుష్ట పరిపాలకులకు చెమటలు పట్టి పరశురాముని కంట పడకుండా మారువేశాలతో తప్పించుకు



తిరిగారు కొందరు పరిపాలకులు. దుష్ట పాలకుల నిరంకుశ పాలనను అణచివేసి ప్రజలకు రక్షణ కల్పించిన పరశురామునికి ప్రజలు జేజేలు పలికారు. గురువారం పరశురాముని దర్శించుకున్న భక్తులు జైశ్రీరామ్ జై జై పరశు రామ్ అంటూ భక్తులు పెద్ద పెట్టున జేజేలు పలికారు.

# కారు ఢీకొని కొమ్ముల అంజి మృతి

ఎల్కతుర్తి, డిసెంబర్ 25 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం లోని సిద్దిపేట%-%వరంగల్ జాతీయ రహదారిపై మోడల్ స్కూల్ సమీపంలో గురువారం సాయంత్రం కారు ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, ఏఎస్సై ఉబేదుల్లా తెలిపిన వివరాల ప్రకారం భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామానికి చెందిన కొమ్ముల అంజి



(20) పాల వ్యాన్ నడుపుతూ జీవనం సాగించేవాడు. గురువారం ద్విచక్ర వాహనంపై ముల్కనూరు నుంచి హనుమకొండ వైపు వెళ్తుండగా, ఎదురుగా హనుమకొండ నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అంజికి తలకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు.మృతుని తండ్రి కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హెల్మెట్ ధరించకపోవడమే మృతికి కారణమని, పలుమార్లు హెచ్చరించినప్పటికీ వాహనదారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పోలీసులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా క్రిస్మస్ సంబరాలు


**మారుమ్రోగిన ప్రార్థన మందిరాలు**

**వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (డిసెంబరు 26)

క్రిస్మస్ పండుగ సందర్భంగా తాండూరు మెతొడిస్ట్ చర్చ్, తాండూరు మండలం అంతారం చర్చ్ లో జరిగిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పైలెట్ రోహిత్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతు యేసుక్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలనీ,అందరూ సంతోషంగా ఉండాలనీ,ప్రేమా భవాన్ని,సేవ తత్పరతను, క్షమాగుణాన్ని బోదించిన క్రీస్తు జన్మదినం





క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజని అన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ వేడుకల్లో మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సిములు, శ్రీనివాస్‌చారి,తాండూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు అనిల్ బాండ్ యువనాయకులు తధీతరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని క్రైస్తవ సోదర, సోదరీమణులందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ

క్రిస్మస్ పండుగ శుభసందర్భంగా PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ గారి కార్యాలయంలో గౌరవ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు, అల్విన్ కాలనీ డివిజన్ పాస్టర్లతో కలిసి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన PAC చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ

ఈ సందర్భంగా PAC చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శాంతి, నీతి, ప్రేమ, దయ కరుణ లతో ప్రపంచానికి కొత్త మార్గం నిర్దేశించిన క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ పర్వదినం ను పురస్కరించుకుని క్రైస్తవ సోదర సోదరీమణులందరికి క్రిస్మస్ పండుగ శు భాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, అదేవిదంగా పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ,చాలా పవిత్రమైన పండుగ అని .పండుగ ను చక్కటి




వాతావరణం లో శాంతి యుతంగా కుటుంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది .అదేవిదంగా క్రిస్మస్ పండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి చర్చిల వద్ద అన్ని రకాల వసతులు కలిపించాలని ,ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగినది .ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో పండుగ నిర్వహించుకునేలా అన్ని రకాల ఏర్పాట్లను చేయాలనీ PAC చైర్మన్ గాంధీ గారు అధికారులను ఆదేశించడం జరిగినది . ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అన్ని మతాల వారి పండగలకు ప్రధాన్యతనిస్తూ సోదరభావంతో ఐక్యమత్యానికి ప్రతీకగా ముందుకు వెళ్తున్నారని PAC చైర్మన్ గాంధీ తెలియచేసారు .క్రిస్మస్ సోదర సోదరిమనులకు కిస్టమస్ శుభకాంక్షలు తెలియచేస్తునని ,అర్హులైన ప్రతి పేద వారికీ అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని PAC చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డ రామకృష్ణ గౌడ్, పాస్టర్లు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఏసు ప్రభువు బోధనలు ప్రపంచానికి మార్గం చూపాయన్నారు...

**సీఎం రేవంత్ రెడ్డి క్రిస్మస్ కానుక...**
**ప్రార్థన మందిరాలకు రూ.30 వేల చొప్పున.. రూ.33 కోట్లు కేటాయింపు...**
**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

క్రిస్మస్ పండగను పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణ కేంద్రంలో ప్రగతినగర్ ఇండియా మిషన్ స్కూల్ వద్ద గల భేతేల్ ప్రార్థన మందిరం, శాంతినగర్ కెనాల్ కాలువ వద్ద గల న్యూ బిలివర్ ప్రార్థన మందిరం, కవునేంట్ ప్రార్థన మందిరం, అమర్ నగర్ లోని కలవేరి ప్రార్థన మందిరం మరియు పట్టణంలోని మొగల్పుర ప్రాంతంలోని సి.ఎస్.ఐ ప్రార్థన మందిరాలలో మరియు సుల్తానాబాద్ పట్టణంలోని భేతేల్ గ్లోబల్ చర్చిలో జరిగినటువంటి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ప్రతి వ్యక్తి సన్మార్గంలో భక్తి భావనతో ప్రార్థనలు చేయాలని సూచించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...

ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ప్రత్యేకం వాటిని ప్రతి ఒక్కరూ ఆదర్శప్రాయంగా ఆచరించాలని సూచించారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమని తెలిపారు. ఈ పండుగను క్రైస్తవులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 7,000 చర్చిలకు పండుగ ఖర్చుల నిమిత్తం మొత్తం 33 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. ప్రతి చర్చికి 30 వేల రూపాయల చొప్పున నిధులను మంజూరు చేయడం జరిగిందని అని అన్నారు..

ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవ సోదర సోదరీమణులు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సంగారెడ్డి చర్చ్ లలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని పలు చర్చ్ లలో నిర్వహించిన వేడుకల్లో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. మొదటగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ఆసుపత్రి సిబ్బంది, పేషంట్ల సమక్షం లో కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంగారెడ్డి లోని మెథడిస్ట్ చర్చ్, సి ఎస్ ఐ చర్చ్, రాక్ చర్చ్, హెూసన్ చర్చ్, సౌందర్య సీయోను చర్చ్ లలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చర్చి లలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు...

అనంతరం మత పెద్దలు, పాస్టర్ లతో కలసి క్రిస్మస్






కేక్ కట్ చేశారు. .చర్చి పెద్దలు నిర్మలా జగ్గారెడ్డిని సన్మానించారు. ..

ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రేమ, శాంతి, సౌహార్ద్రతకు ప్రతీక అయిన క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరూ ఐక్యతతో జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్ , కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జార్జ్ , క్రిస్టియన్ కోఆర్డినేటర్ మధు, నాయకులు కూన సంతోష్, చర్చి ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

గచ్చిబౌలి ప్రాంతంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, ఇందిరా, పాస్టర్ బెంజిమన్ తదితరులు పాల్గొన్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ క్రైస్తవ సోదర సోదరీమణులకు హృదయపూర్వక క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు జీసస్ క్రైస్తవులకు మాత్రమే కాదు, యావత్ ప్రపంచానికి దేవుడ ని






దేశంలో ప్రతి పౌరుడికి తన మతాన్ని, తన దేవుడిని ప్రార్థించే సంపూర్ణ స్వేచ్ఛ ఉంద ని యువత చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. జీసస్ జీవితం, ఆయన చరిత్ర మానవాళికి గొప్ప సందేశం అని అన్నారు మానవాళి ఉన్నంతకాలం జీసస్ ప్రజల హృదయాల్లో నిలిచే ఉంటార ని అన్ని మతాలను సమానంగా, గౌరవంగా చూసే పార్టీ కాంగ్రెస్ పార్టీ మతాలను కించపరిచే చర్యలకు అవకాశం లేకుండా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కఠినమైన చట్టం తీసుకురాబోతున్నార ని అన్నారు

# ఎన్డిపిఎల్ పై స్పెషల్ ఫోకస్..

**గోవా అహ్మదాబాద్ రాజ్కోట్ నుంచి వస్తున్న ఎన్డిపిఎల్ మద్యం సీజ్.**
**91 మద్యం బాటిల్ల స్వాధీనం.**

నూతన సంవత్సరం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తక్కువ ధరలకు ఎం డి పి ఎల్ (నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ఫ్లైట్స్, బస్సులు, కారులలో తీసుకువస్తున్న సమయ సమాచారాన్ని అందుకున్న ఎక్సైజ్ టీములు పహాడ్ షరీఫ్ వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 91 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యం బాటిల్లు హైమదాబాద్, రాజ్కోట్, గోవా ప్రాంతాల నుంచి మద్యం బాటిల్లను తీసుకువచ్చినట్లు ఎక్సైజ్



అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎక్సైజ్ ఎస్టిఎఫ్ లోని 4 టీములతో పాటు ఎస్ హెచ్ ఓ సరూర్ నగర్, డిడిఎఫ్ సరూర్ నగర్, ఏసీ ఎన్ఫోర్స్మెంట్ రంగారెడ్డి, ఎస్ హెచ్ ఓ మహేశ్వరం స్టేషన్లకు సంబంధించిన సిబ్బంది దాడిలో పాల్గొన్నారు.

# టి ఆర్ పి పార్టీలో చేరిన బి ఆర్ఎస్ మండల మాజీ యూత్ అధ్యక్షుడు.

**పినపాక, డిసెంబర్ 25,జన సముద్రం న్యూస్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలం బి ఆర్ ఎస్ పార్టీ మండల యూత్ మాజీ అధ్యక్షుడు గాండ్ల అశోక్ తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టి ఆర్ పి పార్టీ అధ్యక్షులు మల్లెల వీరనారాయణ, ప్రధాన కార్యదర్శి బొడ్డు ఏసుబాబు ఆధ్వర్యంలో గాండ్ల అశోక్ ని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గాండ్ల అశోక్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం కోసమే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం జరిగిందని,రెండు సంవత్సరములుగా ఫామ్ హౌస్ లో ఉన్న కేసీఆర్ మీడియా సమావేశంలో బీసీల కోసం మాట్లాడకపోవడం దురదృష్టకరమని, తెలంగాణ రాష్ట్రంలో 60 శాతం పైగా ఉన్న బీసీలను ఒకే తాటిపైకి తీసుకువచ్చి అన్ని వర్గాల సంక్షేమ పాలనే లక్ష్యంగా రాజ్యాధికారాన్ని సాధించడం కోసం



ఏర్పడ్డ పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని అన్నారు. ప్రధాన కార్యదర్శి బొడ్డు ఏసుబాబు మాట్లాడుతూ బీసీ ప్రజలను ఇతర పార్టీలు పల్లకి మోసే విధంగానే చూశారే తప్ప బీసీ సమాజానికి ఒరిగింది ఏమీ లేదు అన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైనా కూడా ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ప్రశ్నించకపోవడం విడ్డూరమని, బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు రాజ్యాధికారం తెలంగాణ రాజ్యాధికార పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు.



**పినపాక, డిసెంబర్ 25,జన సముద్రం న్యూస్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల వ్యాప్తంగా పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దీనిలో భాగంగా మల్లారం గ్రామంలోని ఆర్సీఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్లారం నూతన సర్పంచ్ ఇర్ప సాంబశివరావు హాజరై క్రిస్టమస్ ప్రార్థనలో పాల్గొన్న దైవజనులు అందరికీ అందజేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ ప్రజలు సర్పంచ్ ఇర్ప సాంబశివరావు ని శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం దైవజనులు రెవ్. ఫాదర్ మ్యాక్సిమ్ నూతన సర్పంచ్కు ప్రత్యేక ప్రార్థన చేసి ఆశీర్వదించారు. క్రిస్మస్ వేడుకలు సోదరభావం, ఐక్యతను ప్రతిబింబించేలా ఉత్సాహంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో పినపాక మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుదిగొండ రామకృష్ణ, బండి రవి, వాడ సాంబశివరావు, దానెలు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణంలోనీ భేతని చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు






ఈ కార్యక్రమంలో డా. ప్రకాష్ రాజ్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు మోర హనుమండ్లు గిరి నాగభూషణం

పాస్టర్ మోషే,మాజీ పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ AMC ఛైర్మెన్ లు గన్నె రాజిరెడ్డి, పడిగేల రవీందర్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు,మాజీ కో ఆప్షన్ సభ్యులు,మహేంద్ర బాబు,చంద్ర తేజ,ఇర్ఫాన్,రాజశేఖర్,సంజీవ రెడ్డి,క్రైస్తవ సోదరులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి




**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 25**

పల్నాడు జిల్లా మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన అభివృద్ధి కమిటీ సమావేశంలో నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను సన్మానించి, నర్సరావుపేట పార్లమెంట్ పరిధిలోని 32 మంది అర్హులైన లబ్ధిదారులకు 26లక్షల 26వేలు విలువ చేసే సిఎం సహాయ నిధి నగదు చెక్కులను అందజేశారు.

ఈ సమావేశంలో నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, ఎమ్మార్వో కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రాజబోయిన మధు యాదవ్, మేకల దాస్, మాచర్ల వాసు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## క్షేత్ర పురవీధుల్లో ఊరేగిన శ్రీనివాసుడు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 25 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని తొమ్మిదవ రోజు ఉభయ దేవేరులు, గోదాదేవితో శ్రీవారు గురువారం క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు. తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. తొలుత ఆలయ ఆవరణలో తొళక్క వాహనంపై స్వామి, అమ్మవార్లతో పాటు గోదాదేవి ఉత్సవమూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులిచ్చారు.

అనంతరం శ్రీవారి వాహనం ఆలయ ప్రధాన రాజగోపురం మీదగా క్షేత్ర పురవీధుల్లో గజలక్ష్మి, అశ్వాముతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో స్వామివారి ని దర్శించారు. తిరువీధి సేవ అనంతరం ఆలయ ప్రధాన కూడలిలోని ధనుర్మాస మండపంలో స్వామి , అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందజేశారు.

## పులిచెర్ల ఆద్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



**జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,డిసెంబర్26,**

క్రిస్మస్ పండగ సందర్భంగా డైసర్ సొసైటీ కేరింగ్ స్పెషల్ చిల్డ్రన్స్ శ్రీనగర్ గాజువాక లో ఉన్న అనాధ పిల్లలు మరియు ఎయిడ్స్ సోకిన పిల్లలకి వాళ్లకి కావాల్సిన నెలకు సరిపడిన సరుకులను డాక్టర్. పులిచెర్ల రవిశంకర్ యాదవ్ ఎమ్మెస్ ఆర్తో. ఈ చిల్డ్రన్ సొసైటీకి 10000 రూపాయల సరుకులను ఇవ్వడం జరిగినది. ఈ పిల్లలను చూసి మనసు చలించిపోయినదని. ఈ పిల్లల చేత క్రిస్టమస్ కేకు కట్ చేయించడం జరిగినది. ఈ పిల్లల కళ్ళల్లో ఆనంద భాష్పాలు చూసి మనసు చలించి పోయినదని. ఈ పిల్లల ఆనందమే మా ఆనందం గా

జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవాకర్త మరియు పశ్చిమ నియోజకవర్గం యాదవ నాయకుల అయిన పులిచెర్ల ఫణి కుమార్ యాదవ్ కూడా పాల్గొన్నారు. ఇంకా ముందు ముందు ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎన్నో సొంత డబ్బులతో ముందు ముందు ఇంకా జరిపిస్తామని. డాక్టర్ పులిచెర్ల రవిశంకర్ యాదవ్ ఎం ఎస్ ఆర్తో. ఫోర్ ఎస్ హాస్పిటల్ ద్వారా వాళ్లకి కావాల్సిన వైద్యం కూడా చేయిస్తామని తెలిపినారు

## రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి కి శుభాకాంక్షలు తెలిపిన లంక సత్యనారాయణ.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 25 ద్వారకాతిరుమల.**

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆశీస్సులతో రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధిగా నియమితులైన ద్వారకాతిరుమల మాజీ ఎంపీపీ మరియు జెడ్పిటిసి ఏపూరి దాల్లయ్య కి వారి స్వగ్రామం నందు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ. అనంతరం నాయకులు శాలువా కప్పి సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, గోపాలపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంటా శ్రీనివాసరావు, మండల తెలుగు రైతు అధ్యక్షులు పాకలపాటి మాణిక్యాలరావు, మండల పార్టీ నాయకులు, నాదెళ్ల వెంకటేశ్వరరావు, ఆచంట సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ పాకలపాటి మధు, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, బయవరపు శివ, పెండ్లి విజయ్, పాకలపాటి భద్రరావు, పెండ్లి పోతురాజు తదితరులున్నారు.

## పార్లమెంట్ ఉపాధ్యక్షులుకి శుభాకాంక్షలు తెలిపిన మొగతడకల శ్రీనివాసరావు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 25 ద్వారకాతిరుమల.**

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ రాజమండ్రి పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా నియమితులైన నల్లజర్ల మాజీ మండల పరిషత్ అధ్యక్షులు జమ్ముల సతీష్ ని వారి స్వగృహం నందు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మొగతడకల శ్రీనివాసరావు అనంతరం ఆయనకు శాలువ కప్పి సత్కరించి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ప్రసాదం, స్వామివారి చిత్ర పటాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు మొగతడకల లక్ష్మీరమణి,ద్వారకాతిరుమల గ్రామ పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషుబాబు, పంచాయితీ వార్డ్ సభ్యులు బొండాడ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలు



**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్, డిసెంబర్ 25:**

బిజెపి మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి 101 వ జయంతి వేడుకలు గురువారం ఒంటిమిట్టలో ఘనంగా జరిగాయి సందర్భంగా ఒంటిమిట్ట లో ప్రధానమంత్రి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండల బిజెపి అధ్యక్షులు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు మాట్లాడుతూ వాజ్పేయి మన దేశానికి చేసినటువంటి సంస్కరణల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు పిం డిబోయిన కృష్ణ యాదవ్ మరియు బిజెపి మండల శాఖ అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు. మాజీ మండలాధ్యక్షుడు బాలరాజు శివరాజు ఆర్ఎస్ఎస్ ఒంటిమిట్ట ఖండా కార్యవాహక వేణుగోపాల్ రాజు సవి ప్రతాప్ రెడ్డి బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ముటుకూరు ఏఈఎల్ సి ఆద్వర్యంలో ఘనంగా జరిగిన క్రిస్మస్ వేడుకలు








**జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, డిసెంబర్ 25**

క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించుట అని, లోక రక్షకుడైన ఏసుక్రీస్తు ప్రభువుల వారి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచమంతా జరుపుకునే ఒక మహా గొప్ప పండుగ క్రిస్మస్ అని వెస్ట్ గుంటూరు సినడ్ ఎక్స్ యాక్టింగ్ బిషప్ మరియు ముటుకూరు ఆంధ్రా ఇవాంజిలికల్ క్రీస్తూ లూథరన్ దేవాలయం (ఏఈఎల్ సి ) ఫాస్టర్ రెవరెండ్ కటికల యేసుదానం అన్నారు. ఏసుక్రీస్తు అందరికీ ప్రభువుని, అందరికోసం దేవుడే ఈ లోకంలో జన్మించాడని, దేవుడే మానవుడిగా లోకానికి వచ్చి తన రక్షణ భాగ్యాన్ని ఇచ్చాడని ఆ రక్షణ భాగ్యాన్ని పొందుకున్నప్పుడే నిజమైన క్రిస్మస్ అని, ఆయన ఈ లోకంలో చూపిన ప్రేమ కరుణ దయ జాలి అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన చేసిన సేవ, ప్రేమ సందేశాన్ని వివరించి అందరికీ ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ..

క్రిస్మస్ అంటే ఆనందం,సంతోషం,సమాధానం అని,ఏసుక్రీస్తు పాపులను రక్షించుటకు ఈ లోకానికి వచ్చాడని, ప్రతి ఒక్కరూ తమ పాపాలను విడిచిపెట్టి యేసుక్రీస్తు ప్రభువులు వారిని సొంత రక్షకునిగా అంగీకరించి పాపాన్ని విడిచిపెట్టి హృదయం అనే ఇంటిలో చేర్చుకొని దేవుని యందు భయభక్తులు కలిగి దేవునికి ఇష్టమైన బిడ్డలుగా జీవించడమే నిజమైన క్రిస్మస్ అని అన్నారు. ఏ ఈ ఎల్ సి ఆల్టర్నేట్ డెలిగేట్ మాచర్ల సామేలు, ఎక్స్ డెలిగేట్పులిమెల వెంకయ్య, మాచర్ల బుజ్జిబాబు, పులిమెల అన్నారావు, మహిళలు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం ముటుకూరు గ్రామంలోని ఆంధ్రా ఇవాంజిలికల్ క్రీస్తూ లూథరన్ దేవాలయం నందు పాస్టర్ కటికల యేసుదానం ఆధ్వర్యంలోక్రిస్మస్వేడుకలనుఘనంగానిర్వహించారు. క్రైస్తవులు మరియు అన్ని వర్గాల వారు కలిసి సంతోషంతో, ఆనందంతో కీర్తనలు పాడుతూ ఏసు క్రీస్తు ప్రభువు వారిని ఆత్మతో, సత్యంతో ఆరాధిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.

అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి ప్రేమను కనపరిచారు. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం ముగింపు ప్రార్థన ఆశీర్వాదాలతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ముటుకూరు జడ్పీ హైస్కూల్ ఛైర్మన్ కుక్కమూడి మరియదాసు, కుక్కమూడి ఏసోబు, మాచర్ల వసంత్, మాజీ ఎంపీటీసీ మాచర్ల పురుషోత్తం, పిసిసిలు పులిమెల జక్రయ్య, మాచర్ల చిన్న పేరయ్య, సంఘ పెద్దలు, మహిళలు, పురుషులు, సండే స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## తీవ్రమైన తలనొప్పి, మైగ్రేన్ సమస్య నస్య కర్మతో పరిష్కారం డాక్టర్ ఆర్ శ్రీనివాస)

**(జనసముద్రం)( రాజుపాలెం)**

తీవ్రమైన తలనొప్పి, మైగ్రేన్ సమస్య ఉన్నవారు, తరచూ తుమ్ములు, జలుబుతో బాధపడేవారు నిద్రలేమి లేదా మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉన్నవారు వాళ్ళు కోసంఆయుర్వేదంలో అణు తైలం ఎలా వాడాలి , డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి సలహాలు ఆయుర్వేదంలో అణు తైలం అనేది చాలా శక్తివంతమైన మరియు ప్రాచుర్యం పొందిన నస్య ఔషధం. ఇది ప్రధానంగా 'ఊర్ధ్వ జత్రుగత' వ్యాధులకు (గొంతు పైన ఉండే భాగాలు – తల, కళ్ళు, ముక్కు, చెవులు) చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు.

**ముక్కు సమస్యలు :**
దీర్ఘకాలిక జలుబు రైనిటిస్,
ముక్కు దిబ్బడ తగ్గడానికి సహాయపడుతుంది.
**నాడీ వ్యవస్థ:** మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది, ఏకాగ్రతను పెంచుతుంది.
**జ్ఞానేంద్రియాలు :**
కంటి చూపును మెరుగుపరచడంలో, వినికిడి లోపాలను నివారించడంలో తోడ్పడుతుంది.
జుట్టు సంరక్షణ: అకాల నెరపు మరియు జుట్టు రాలడాన్ని అరికడుతుంది.
**నొప్పులు :**



పార్శ్వనొప్పి తలనొప్పి, మెడ నొప్పులు తగ్గడానికి ఉపయోగపడుతుంది.

**2.- ఎలా వాడాలి?**
అణు తైలాన్ని ముక్కు రంధ్రాలలో వేసే పద్ధతిని 'నస్య కర్మ' అంటారు:
**సమయం:** ఉదయం నిద్రలేవగానే లేదా స్నానానికి ముందు వాడటం ఉత్తమం.
**పద్ధతి:** వెల్లకిలా పడుకుని, తల కొంచెం వెనక్కి వాల్చాలి.
**మోతాదు :** ప్రతి ముక్కు రంధ్రంలో 2 నుండి 3 చుక్కలు వేయాలి.
**తర్వాత :** చుక్కలు వేసిన తర్వాత గట్టిగా పీల్చాలి. ఆ నూనె గొంతులోకి వస్తుంది, దానిని బయటకి ఉమ్మివేయాలి (మింగకూడదు). అనంతరం గోరువెచ్చని నీటితో పుక్కిలించాలి.
అణు తైలాన్ని ముక్కులో వేసుకున్నప్పుడు అది గొంతులోకి వస్తే, ఆ కఫాన్ని ఖచ్చితంగా బయటకి ఉమ్మివేయాలి. లోపలికి మింగితే కడుపులో అసౌకర్యంగా అనిపించవచ్చు
ముఖ్యమైన జాగ్రత్తలు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ సలహాలు
అణు తైలం వాడేటప్పుడు ఈ క్రింది విషయాలు గుర్తుంచుకోవాలి:
**జ్వరం:** జ్వరం ఉన్నప్పుడు, అజీర్తిగా ఉన్నప్పుడు లేదా వర్షంలో తడిసిన వెంటనే దీనిని వాడకూడదు.
**వయస్సు:** సాధారణంగా 7 ఏళ్ల లోపు పిల్లలకు మరియు చాలా వృద్ధులకు డాక్టర్ సలహా లేకుండా వేయకూడదు.
**చికాకు :** నూనె వేసినప్పుడు కొద్దిగా మంటగా లేదా తుమ్ములు రావచ్చు, అది సాధారణమే. కానీ తీవ్రమైన ఇబ్బంది ఉంటే వెంటనే ఆపివేయాలి.
**గర్భవతులు :** గర్భిణీ స్త్రీలు దగ్గర్లోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యుని సంప్రదించిన తర్వాతే వాడాలి

## నియోజకవర్గ అభివృద్ధి- పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది

**- ఎమ్మెల్యే రోషన్ కుమార్**
**- నియోజకవర్గ సీవాప్ కార్యాలయాన్ని**

**జనసముద్రం న్యూస్ చింతలపూడి డిసెంబర్**

చింతలపూడిలో చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధి మరియు పేదరిక నిర్మూలన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని చింతలపూడి జనసేన ఏఎంసి చైర్మన్ దుర్గా పార్వతి మధుబాబు ఉద్ఘాటించారు.

పిపి పి విధానంలో పేదరిక నిర్మూలన కార్యక్రమాలు అమలు చేయడానికి ఉపాధి కల్పనతో పాటు అన్ని రంగాల అభివృద్ధి చేయడానికి 175 నియోజక వర్గాలలో కూడా విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి సంవత్సరం తలసరి ఆదాయం 15 శాతం పెరిగే విధంగా ఆర్థిక ప్రణాళికను సిద్ధం చేయడం అందుకోసం సహజ వనరులను వినియోగించు కోవడం క్లస్టర్ విధానం (మైక్రో, స్మాల్ ,మీడియం ప్రాజెక్టులు) ద్వారా ఆర్థిక పురోగతి సాధించే దిశగా ఈ వ్యవస్థ పని చేస్తుందన్నారు. అందుబాటులో ఉన్న వ్యవసాయ ఉత్పత్తులు కోకోవా, కొబ్బరి, ఆయిల్ ఫామ్, నిమ్మ, గోవా ఫ్రూట్ ఇతర కమర్షియల్ క్రాఫ్ట్





కు సంబంధించిన క్లస్టర్లను ఏర్పాటు చేసి వృద్ధి చేయాలని సంకల్పించానని చెప్పారు.

సమాజంలో దారిద్ర రేఖకు దిగువనున్న 20 శాతం మందిని ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందిన 10 శాతం మంది ధనికులు దత్తత తీసుకొని వారిని ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

చింతలపూడి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తాను అహర్నిశలు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే రోషన్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు ,పేదరిక నిర్మూలన, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజల అవసరాలకు గుర్తించి తదనగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సిఫారసు చేయడం లక్ష్యంగా ఈ కార్యాలయం పనిచేస్తుందన్నారు.

CVAP కార్యాలయాల ఏర్పాటుముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపుకు ఇది ప్రత్యక్ష నిదర్శనమని రోషన్ కుమార్ కొనియాడారు.

ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడంతోపాటు ఉద్యోగ ఉపాధి కల్పన రంగాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించానని రహదారుల అభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నియోజవర్గంలోని కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పిన్నెల్లి బ్రదర్స్ రిమాండ్ పొడిగింపు

**- జంట హత్యల కేసులో నిందితులుగా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి**
**- ప్రస్తుతం నెల్లూరు జిల్లా జైల్లో ఉన్న పిన్నెల్లి బ్రదర్స్**
**- 2026 జనవరి 7వ తేదీ వరకు రిమాండ్ పొడిగించిన జడ్జి**

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 25:**

జంట హత్యల కేసులో మాచర్ల వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కి ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి కి మరో 14 రోజుల పాటు రిమాండ్ పొడిగించారు. నెల్లూరు జిల్లా జైల్లో ఉన్న పిన్నెల్లి సోదరులను మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి వర్చువల్ గా విచారించారు. వీరి రిమాండ్ ను జనవరి 7వ తేదీ వరకు పొడిగించారు.

కేసు వివరాల్లోకి వెళితే... ఈ ఏడాది మే 24న పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని వెల్దుర్తి మండలం గుండ్లపాడు కు చెందిన అన్నదమ్ములు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావు లు దారుణ హత్యకు గురయ్యారు. అన్నదమ్ములు ప్రయాణిస్తున్న బైకును కారుతో ఢీకొట్టి, బండరాళ్లతో మోది హత్య చేశారు. ఈ కేసులో పోలీసులు 9 మందిని నిందితులుగా చేర్చారు. వీరిలో పిన్నెల్లి



రామకృష్ణారెడ్డిని ఏ6గా, అతని తమ్ముడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డిని ఏ7గా పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పిన్నెల్లి బ్రదర్స్ లొంగిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వీళ్ళిద్దరూ నెల్లూరు జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు.

# 28న ఒంటిమిట్టలో హిందూ సమ్మేళనం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 25:**
ఈనెల 28 ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి ఒంటిమిట్ట కోదండ రామస్వామి కళ్యాణ వేదిక వద్ద హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఒంటిమిట్ట మండల వ్యాప్తంగా కాషాయజెండాలతోశోభాయమానంగాముస్తాబ్ చేశారు. హిందూ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా బ్రహ్మంగారిమఠం తోటపల్లె అచలానంద ఆశ్రమం చెందిన శ్రీ శ్రీ శ్రీ విరజానంద స్వామి ఆర్ఎస్ఎస్ జిల్లా భౌదిక్ ప్రముఖ జయపాల్ రెడ్డి రాష్ట్రీయ సామాజిక్ సమర సత సంఘటన్ మహిళా ప్రెసిడెంట్ కోట గుడ్డం నిర్మలానంద లక్ష్మి హాజరు కానున్నారుతెలిపారు ఒంటిమిట్టలో జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమానికి హిందువులంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

# క్రైస్తవ సంఘాల తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 25**
యేసుక్రీస్తు జన్మించిన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మాచర్ల పట్టణంలోని మెయిన్ రోడ్ లో ఉన్న క్రీస్తు లూథరన్ చర్చి నందు క్రైస్తవ సంఘాలతో కలసి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి, క్రీస్తు సందేశాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, కజ్జం సైదయ్య, మాచర్ల వాసు పాల్గొన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ మహిళలకు కంబాల పట్టు చీరలు పంపిణీ





**గోకవరం జన సముద్రం న్యూస్ డిశంబర్ 25:**
కోరుకొండ మండలం మధురపూడి గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ మహిళలకు భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు బుధవారం రాత్రి ఉచితంగా పట్టు చీరలు పంపిణీ చేసారు. తొలిత కంబాల శ్రీనివాసరావుకి గ్రామస్తులు, మహిళలు బాణసంచా కాల్పులతో, పూలు జల్లుతూ, ఘన స్వాగతం పలికి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.
అనంతరం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా 75 మంది క్రైస్తవ మహిళలకు కంబాల శ్రీనివాసరావుపట్టుచీరలను ఉచితంగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతా, రాజకీయాలకు అతీతంగా పేదలకు తాను నిరంతరం సేవ చేస్తూ ఉంటానని అన్నారు. మొదట మనమందరం మనుషులమని, తర్వాతే కులమతాలని అన్నారు. ప్రతి ఒక్కరు అన్నదమ్ముళ్ల కలిసి జీవించాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ అంటే హిందువుల పార్టీ కాదని, భారతీయులందరికీ పార్టీ అని, ఇందులో అన్ని మతాలు, కులాలు ఉన్నాయన్నారు. తనకు అందరు సమానమేనని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, పెద్దలు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సొసైటీ డైరెక్టర్ సుబ్బయ్యమ్మ కు నివాళులర్పించిన కూటమి నాయకులు




**ఏలూరుజిల్లా, పోలవరం మండలం**
**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 26 ( ప్రతినిధి)**
పోలవరం మండలం కొత్త నూతన గూడెం గ్రామానికి చెందిన కొణతాల దొరబాబు మాతృమూర్తి మాజీ సొసైటీ డైరెక్టర్ సుబ్బయ్యమ్మ డిసంబర్ 13వ తేదీన మృతి చెందారు.
ఈ **సందర్భంగా** కొణతాల దొరబాబు నివాస గృహం వద్ద గురువారం ఏర్పాటుచేసిన పెద్దకర్మ కార్యక్రమంలో ఏపీ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్, జనసేన నాయకులుఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శికరాటం సాయి, జనసేన పోలవరం మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని, టిడిపి పోలవరం మండల అధ్యక్షులు మంగిన కొండ, సొసైటీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్, మాజీ పంచాయతీ సర్పంచ్ అల్లు జగన్, జనసేన సీనియర్ నాయకులుమొగళ్లహరిబాబు, పట్నాల నారాయణరావు, అనిశెట్టి రాదయ్య, గొంతు పండు తదితరులు పాల్గొని స్వర్గీయ సుబ్బయ్యమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.కొణతాల దొరబాబు ను కుటుంబ సభ్యులను పరామర్శించారు..

# రంగాపురంలో టీడీపీ నేతల ఆరోపణలు ఖండించిన వైఎస్ఆర్సిపి నేతలు



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి,డిసెంబర్:25**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం రంగాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,గ్రామ టీడీపీ నాయకులు చేసిన అసత్య ఆరోపణలను వైయస్ఆర్సీపీ నేత సాగి రాజేష్, రంగాపురం గ్రామ సర్పంచ్ గండికోట వీరభద్రరావు తీవ్రంగా ఖండించారు.
ఈ**సందర్భంగా** సాగి రాజేష్ మాట్లాడుతూ, అభివృద్ధి పేరుతో అనుమతులకు మించి కుదుముల చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని, ప్రతి ట్రిప్‌కు రూ.500 లంచం తీసుకుంటున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ విధానాలు నచ్చకనే తాను ఆ పార్టీ నుంచి బయటకు వచ్చానని, పదవుల ఆశతో పార్టీ మారలేదని తనపై జోష్ బాబు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు.అదేవిధంగా సర్పంచ్ గండికోట వీరభద్రరావు మాట్లాడుతూ, సబ్‌స్టేషన్ పోస్టులు అమ్ముకొని డబ్బులు తీసుకున్నానని, కోత మిషన్లు విక్రయించానని టీడీపీ నేత అప్పలస్వామి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని ఖండించారు. గతంలో మీరు చేసిన పనులను ఇప్పుడు తనపై నెట్టివేయడం సరికాదన్నారు.మేమే రోడ్లు వేశాం,మా రోడ్లపైనే మీరు ప్రచారం చేస్తున్నారు అంటూ అహంకారంగా మాట్లాడడం తగదని హెచ్చరించారు.ప్రజా ప్రతినిధులు రోడ్లు వేయడం అనేది ప్రజాసేవలో భాగమని,దానిని అహంకారంగా చెప్పుకోవద్దని హితవు పలికారు. మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మంజూరు చేసిన గ్రాంటుతో అప్పలస్వామి ఇంటి రెండు వైపులా డ్రైన్లు వేశామని,ఆయన తల్లికి కూడా తమ ప్రభుత్వ హయాంలోనే పెన్షన్ మంజూరైందని గుర్తు చేశారు. ప్రజాప్రతినిధులుగా చేసిన ప్రతి పని ప్రజాసేవగానే భావించాలని సూచించారు.
అలాగే గ్రాసిం ఇండస్ట్రీ, రంగాపురం సెల్ టవర్, గ్రామంలో ఆరోగ్య సేవలు మెరుగుపడలేదన్న అంశాలపై చేసిన ఆరోపణలు కూడా పూర్తిగా అవాస్తవమని వైయస్ఆర్సీపీ నేతలు స్పష్టం చేశారు.

# సంవత్సరానికి సరిపడా గడ్డి నిల్వలను తిరుపతి గోశాలకు అందించాలి

## ఎమ్మెల్యే ,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ

**గోకవరం. జనసముద్రం న్యూస్ డిసెంబర్.25**
తిరుమల తిరుపతి గోశాలకు సంవత్సరానికి సరిపడా గడ్డిని నిల్వ చేయడమే ప్రధాన ఎజెండాగా ముందుకుసాగుతున్నామని జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు. గోకవరం మండలం ఇటుకాయల పల్లి గ్రామంలో ఆరు లారీలతో కూడిన ఎండిగడ్డని గురువారం నాడు తిరుమలతిరుపతిదేవస్థాన గోశాలకు తరలించేందుకు ఎమ్మెల్యే నెహ్రూ జెండా ఊపి ప్రారంభించారు. ఇప్పటివరకు 26 లారీల పశుగ్రాశం (ఎండు గడ్డిని) తిరుమల తిరుపతి దేవస్థాన గోశాలకు తరలించామన్నారు.
ఈ సీజన్లో సుమారు 50 లారీల గడ్డిని సేకరించడం జరుగుతుందన్నారు.
ఒక సంవత్సరానికి సరిపడా గడ్డి నిల్వ లను గోశాలకు అందించి గోమాతలకు సేవ చేసుకోవడమే ప్రధాన ఎజెండగా ముందుకు సాగుతున్నమన్నారు.




రైతుల సహకారంతో శ్రీ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ మరియు శ్రీ శ్రీనివాస సేవా ట్రస్ట్ సంయుక్తంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.
ఈ కార్యక్రమంలో సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము,సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, గోకవరం మండల కన్వీనర్ పిల్లా అర్జున సారధి, మంగరౌతు రామకృష్ణ,దాసరి తమ్మన్న దొర,మోపర్తి కృష్ణ, మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి,తంటికొండ దేవస్థానం చైర్మన్ అచ్చన్న దొర, దాసరి సీతారామకృష్ణ, భూపతిపాలెం స్కూల్ చైర్మన్ గళ్ళ రాము,కమ్మిల చిట్టిబాబు, చింతల రవి కాంత్,పోసిన ప్రసాద్, నాగం వేంకటపతి, మండిగ గంగాధర్, గుండా శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మనుస్మృతి గ్రంధాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తగల బెట్టి 98 సంవత్సరాలు పూర్తి.

## మానవ హక్కుల ఫౌండేషన్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బత్తిన రామకృష్ణ.


**గోకవరం. జనసముద్రం న్యూస్ డిసెంబర్.25**
మనుస్మృతి గ్రంధాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తగల బెట్టడం ద్వారా సమాజంలో ఉన్న కులవ్యవస్థ, లింగ వివక్షను నిర్మూలించడానికి ప్రయత్నించారని మానవ హక్కుల ఫౌండేషన్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బత్తిన రామకృష్ణ అన్నారు.గురువారం రాజమహేంద్రవరంలో మనుస్మృతి గ్రంథం దహన దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ జనచైతన్య మండలి మరియు దళిత బహుజన సంఘాలు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన దళిత **నాయకుడుబత్తినరామకృష్ణమాట్లాడుతూ**
మనుస్మృతిలోశూద్రులపై,స్త్రీలపై అనేక అన్యాయమైన నియమాలు ఉన్న గ్రంధాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దివి:- 25 డిసెంబర్ 1927 మహాద్ సత్యాగ్రహంలో



తగల బెట్టి నేటికి 98 సం. పూర్తయ్యిందని అన్నారు. సమాజంలో దళితులు సూద్రులు బీసీలు ఎదుర్కొంటున్న వివక్షతను తిప్పికొట్టడానికి ప్రతి గ్రామంలోనూ అవగాహన ద్వారా మేల్కొల్పాలని పిలుపు నిచ్చారు.
ఈ కార్యక్రమం ప్రావిడెడ్ ఫండ్ రిటైర్ కమిషనర్, జన చైతన్య మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు పావన ప్రసాద్ అధ్యక్షత వహించి నడిపించగా శ్రీకాకుళం నుంచి వచ్చిన కళాకారులు తమ గానాలతో సభను ముందుకు తీసుకువెళ్లారు. ప్రముఖ న్యాయవాదులు మల్రిబాబ్జి,పరమట గణేశ్వరావు,బాంప్సప్ నాయకులు నైనాలకృష్ణారావు,సిహెచ్‌సుబ్బారావు,బాబ్జీ,ఐ.రాంబాబు, చిలుకోటి కూర్మయ్య, అంబటి సత్యనారాయణ, షర్మిళ,ఇనుగంటివారిపేటగ్రామబుద్ధవనంవ్యవస్థాపకులు గుడిసె వనరాజు, బార్కుల రత్నం, నక్క వెంకట రత్నం,ఎన్.నాగేశ్వరావు,పువ్వల శ్రీహరి పలువురు అంబేద్కర్ వాదులు,సిద్ధాంతకర్తలు మనుస్మృతి గ్రంథ దహన కార్యక్రమంలో పాల్గొన్నారని బత్తిన రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

# తూర్పు తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు ముగింపు

## కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు.




**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:25**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో తూర్పు తిరుమలగా ప్రసిద్ధి చెందిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగాఅత్యంతవైభవంగా ముగిశాయి. ఈ బ్రహ్మోత్సవాలు గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బ్రహ్మోత్సవాల్లోభాగంగా స్వామివారికి నిర్వహించిన వివిధ ప్రధాన సేవలు,కార్యక్రమాలు భక్తుల్లో అపారమైన ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి.
మంగళవారం రోజు గ్రామంలోని స్త్రీమూర్తులు సంప్రదాయ వస్త్రధారణలో కోనేరు నుంచి పవిత్ర జలాన్ని శాస్త్రోక్తంగా తీసుకుని ఊరేగింపుగా ఆలయానికి చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఆ కోనేరు జలంతో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారికి విశేష అభిషేకం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.అనంతరం చక్రస్థానం, సాయంత్రం తెప్పోత్సవ సేవ,రథోత్సవం వంటి కార్యక్రమాలు కన్నుల పండుగగా సాగాయి.
స్వామివారు రథంపై మాఢ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.
ప్రతిరోజూఉదయం,సాయంత్రంవేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక అభిషేకాలు,అలంకార సేవలు, ఆరాధనలు ఘనంగా నిర్వహించగా, స్వామివారు భిన్న భిన్న అలంకారాల్లో భక్తులను మురిపించారు. ఉత్సవాల్లో భాగంగా పల్లకీ సేవలు,వివిధ వాహన సేవలు నిర్వహించడంతో ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి.
బ్రహ్మోత్సవాల **సందర్భంగా** ఆలయ ప్రాంగణం, చుట్టుపక్కల ప్రాంతాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పండుగ వాతావరణం నెలకొంది.మహిళలు,యువత,చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ఉత్సవాలకు మరింత శోభను చేకూర్చారు.భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలోప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు సజావుగా నిర్వహించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, స్వఛరేద సేవకులు సమన్వయంతో చక్కటి ఏర్పాట్లు చేశారు.బుధవారం రోజు నిర్వహించిన పూర్ణాహుతి తో ఈ బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా ముగిశాయి. వేద పండితుల వేదమంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.అనంతరం స్వామివారి ఆశీర్వచనంతో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ **సందర్భంగా** భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కటాక్షం పొందారు.ఉత్సవాల ముగింపు సందరరేగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ శాంతి,భక్తుల శ్రేయస్సు, లోక కళ్యాణార్థం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.
ఈ బ్రహ్మోత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావాన్ని మరింత బలపరిచాయని గ్రామస్తులు తెలిపారు.
ఉత్సవాలను అత్యంత క్రమబద్ధంగా,భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను భక్తులు హృదయపూర్వకంగా ప్రశంసించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన కమిటీకి,నిర్వాహకులకు,స్వఛరేద సేవకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ మహోత్తర కార్యం విజయవంతంగా నిర్వహించబడేందుకు ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించిన ప్రతి భక్తునికి మరియు వారి కుటుంబ సభ్యులకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి అనుగ్రహ కటాక్షాలు ఎల్లప్పుడూఉండాలనిఆలయ కమిటీ ఆకాంక్షించింది. వచ్చే సంవత్సరం స్వామి వారి ఆశీస్సులతో,భక్తుల సహాయ సహకారాలతో బ్రహ్మోత్సవాలను మరింత వైభవంగా నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.




# 2 వీలర్స్ మరియు 3 వీలర్స్ కొండ పైకి వెళ్ళడానికి అనుమతి లేదు

**- నూతన సంవత్సరం దృష్ట్యా హార్సిలీహిల్స్ లో పోలీసుల ఆంక్షలు.**
**- తేదీ 31.12.2025 ఉదయం నుండి తేదీ 01.01.2026 రాత్రి వరకు 2 వీలర్స్ మరియు 3 వీలర్స్ కొండ పైకి వెళ్ళడానికి అనుమతి లేదు.**
**- కార్లు మరియు RTC బస్సులకు మాత్రమే అనుమతి వుంటుంది.**
**- వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపరాదు.**
**- హార్సిలీహిల్స్ లో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదు.**



జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 25:
వచ్చే నూతన సంవత్సర వేడుకలు దృష్టిలో ఉంచుకొని హార్సిలీ హిల్స్లో పోలీసు వారు పటిష్ట బందోబస్తు తో పాటు కఠిన నిబంధనలు అమలు చేయబోతున్నారు. మదనపల్లి డిఎస్పి హార్సిలీ హిల్స్ లో నూతన సంవత్సర వేడుకలు దృష్టిలో ఉంచుకొని నియమ నిబంధనలను మీడియా సమావేశంలో క్రింది విధంగా వివరించారు:-
టూవీలర్లు త్రీ వీలర్లు కొండపైకి అనుమతి లేదు, ఫోర్ వీలర్లు మరియు ఆర్టీసీ బస్సులు మాత్రమే ప్రవేశము. నూతన సంవత్సర వేడుకలు 31 న రాత్రి 12 గంటల లోపే ముగించుకోవాలి, వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదు, హార్సిలీ హిల్స్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరం అని ఎవరైనా పై నిబంధనలు అతిక్రమించిన యెడల చట్టారీత్యా చర్యలు తీసుకోబడి కఠిన శిక్షలు అమలు చేస్తాము మరియు ప్రజలు సందర్శకులు పోలీసు వారికి సహకరించవలసిందిగా మీడియా సమావేశంలో డిఎస్పీ మహేందర్ వెలువడించారు.

# మాజీ ప్రధాని వాజపేయ్ 100వ జయంతి వేడుకలు

జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:25
దేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజపేయ్ గారి 100వ జయంతి **సందర్భంగా** బిక్కవోలు మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల బీజేపీ అధ్యక్షులు దుర్గా రెడ్డి వాజపేయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి స్వీట్లు పంచారు.
ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ అటల్ బీహార్ వాజపేయ్ గారు దేశ అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన మహానేత అని కొనియాడారు.
రాజకీయాల్లో నిబద్ధత, దేశభక్తికి ఆయన ప్రతీక అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోగాది వెంకటరమణ, ఓవి కృష్ణ గారు, మండల కమిటీ సభ్యులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి ని కలిసిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 25
అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురంమాజీమార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి ని రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి రామాపురం మండల రాజకీయ భవిష్యత్ కార్యక్రమాల గురించి చర్చించడం మరియు పార్టీని బలోపేతం చేయాలని రమేష్ రెడ్డి ని కోరారు
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సీనియర్ నాయకులు వెంకట్రామిరెడ్డి , భవనం వెంకట్రాం రెడ్డి,మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి , రాంబసిరెడ్డి ,రామకృష్ణ గౌడ్ ,బిజెపి మండల కన్వీనర్ గంప సుబ్బరాయుడు, ప్రసాద్ రెడ్డి ,నాగభూషణ్ రెడ్డి, పేయాల వెంకటసుబ్బయ్య, సహదేవ రెడ్డి మరియు గ్రామ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన వైసిపి రాయలసీమ బూత్ కమిటీ కన్వీనర్, తల్లెం భరత్ కుమార్ రెడ్డి



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ డిసెంబర్ 25 జనసముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వేకోడూరు మండలంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం పట్టణంలోని టోల్గేట్ వద్ద ఉన్న లూథరన్ చర్చి నందు నిర్వహిస్తున్న ప్రార్ధనల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేసి సంఘ పెద్దలకు, నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన డి ఆర్ యుసిసి సభ్యులు, వైసిపి రాయలసీమ బూత్ కమిటీ కన్వీనర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో భాను,సంతోష్, మణి యాదవ్, ఆంజనేయులు ఎంపిటిసి, రాజ, సుబ్బరాయుడు, వెంకటేశు, రమణ, స్టీఫెన్ మరియు విశ్వనాథరెడ్డి, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

# రమ్య రాయల్ కి శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 25
నిన్నటి రోజున తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన పార్లమెంట్ కమిటీ నియామకాల్లో భాగంగా..
రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికారి ప్రతినిధిగా రమ్య రాయల్ ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి క్యాంప్ కార్యాలయంలో రమ్య రాయల్ ని సన్మానించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లీ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి
ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ , పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదర్ వలీ , అర్చన కరస్పాండెంట్ మదన్ మోహన్ రెడ్డి ,దళిత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు,బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, మురికినాటి వెంకటరమణ,సోడి వెంకటేశ్వర్లు, ప్రతాప్ రెడ్డి, కావలి ఆంజనేయులు, టీచర్ రామచంద్ర, ఆదిమూలం గంగయ్య, తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, ఐ టి డి పి అధ్యక్షుడురౌతుశివశంకర్,బిరామ, టి.ద్వారకానాథ, వెంకటేశు, వెంకటసుబ్బులు, మున్నూరు జనార్ధన,మణి, మళ్ళీ, పృథ్వీ, రవిశంకర్, హేమంత్,సాయి, బి జయరాం,వట్టికాళ్ళ రమణ, బోసు,నాగిరెడ్డి,పిరామాంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్, చింతకుంటపల్లి బాబు, కిరణ్, తుమ్మల హరి, పాలెం గంగయ్య, హేమంత్ నాయుడు,టిడిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ, ఎమ్మెల్యే లతో కలిసి పాల్గొన్న కోమటి వీరు

జనసముద్రంన్యూస్, మాచర్ల,డిసెంబర్ 25
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో నర్సరావుపేట ఎంపీ లావు శ్రీక ృష?దేవరాయలు, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతులు మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయి.
ఈ కార్యక్రమాల్లో ఎంపీ, ఎమ్మెల్యే లతో కలిసి మాచర్ల పట్టణానికి చెందిన తెలుగు యువత నాయకులు కోమటి వీరు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# లక్కిరెడ్డిపల్లెలో భారత్ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి101 వ ఘనంగా జన్మదిన కార్యక్రమం



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 25
లక్కీరెడ్డిపల్లి మండల కేంద్రం లో భారత దేశ మాజీ ప్రధాన మంత్రి భారత రత్న శ్రీ అటల్ బిహారి వాజపాయి 101వ జన్మదినాన్ని విజయవంతంగా లక్కీరెడ్డిపల్లి కూడలి నందు వినాయక స్వామి గుడి వద్ద ఘనంగా విజయవంతంగా నిర్వహించడం జరిగింది
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీనాయక్, మరియు బీజేపీ మండల ఇంచార్జి జానం బాలాజీ యాదవ్, గారి సమక్షంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో బి జె పి కిషాన్ మూర్చ సీనియర్ నాయకులు కోర్లకుంట. కృష్ణ, లక్కిరెడ్డిలల్లి మాజీ అధ్యక్షులు జయచంద్ర నాయుడు, మండల కన్వీనర్ లక్కీ. శశిధర్, సీనియర్ నాయకులు చెంచర్ల. ఆంజనేయులు, రమణ గురు స్వామి, రిటైర్డ్ పంచాయతీ సెక్రటరీ రామాంజినేయులు, మండల నాయకులు గౌరి అబ్బాస్ అలీ ఖాన్, శంకరప్పా, రామచంద్ర, . విహెపి నాయకులు విశ్వనాధ్ రాయల్, మైనారిటీ నాయకులు సయ్యద్. మాక్సూద్, తదితరులు పాల్గొన్నారు.

# సాయి సన్నిధిలో నూతన సంవత్సర కరపత్రం, క్యాలెండర్ విడుదల



చింతపల్లి డిసెంబర్ 25 (జనసముద్రంన్యూస్)
చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధిలో గురువారం మధ్యాహ్న హారతి సమయంలో నూతన సంవత్సరం వేడుకల కరపత్రంతో పాటు నూతన సంవత్సర క్యాలెండర్ ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ ఘనంగా విడుదల చేశారు.ఈ సందర్భంగా మంచికంటి ధనంజయ మాట్లాడుతూ డిసెంబర్ 30వ తేదీ ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని జనవరి 1వ తేదీ వరకు మూడు రోజులపాటు వివిధ రకాల ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సాయిబాబుని కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి నూతన సర్పంచ్ కాసారపు శ్రీనివాస్ మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, గోడకొండ్ల నూతన సర్పంచ్ కాశగోని వెంకటయ్య ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు

# లక్కిరెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ గా డి.శోభ బాధ్యతలు స్వీకరణ

లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ డిసెంబర్ 25
లక్కిరెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ గా డి.శోభ గురువారం బాధ్యతలు చేపట్టారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ శోభా మాట్లాడుతూ ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ చట్ట వ్యవస్థలను మరింత పటిష్టం చేస్తామని తెలిపారు.
నేరాల నియంత్రణ, ప్రజలతో సమన్వయం పెంచుతూ పోలీసుసేవలనుమరింతసమర్థవంతంగాఅందించేందుకు కృషి చేస్తానని అన్నారు.
ఈ **సందర్భంగా** స్టేషన్ పోలీసు సిబ్బంది ఎస్ఐ శోభ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.




# కుందుర్పిలో గుర్తు తెలియని వ్యక్తులు సీసాలుతో రాళ్లతో దాడి.

**-ఈ దాడి ఘటనలో బాలరాజు కాలుకు తీవ్ర రక్త గాయం.**
**-బాలరాజ్ అన్న నిద్రిస్తుండగా ఇంటిలో నుంచి బయటికి రాకుండా బంధించారు.**
**-ఈ దాడి ఘటనలో పాల్గొన్న ఏడు మంది గుర్తుతెలియని వ్యక్తులు.**
**-తన ఇంటి వద్ద రన్నింగ్ లో నిలిపిన బులేరా వాహనం.**
**-ఈ ఘటనలోతో ఊపిరి పీల్చుకున్న అన్నదమ్ములు.**
**-బాధితుడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు, దర్యాప్తు...**

కుందుర్పి, డిసెంబర్ 25 జనసముద్రం న్యూస్ :
మండల కేంద్రమైన కుందుర్పిలో జంబుగుంపల రోడ్డులో ఫాదర్ ఆలయం సమీపంలో గౌరమ్మ తోట, బాలరాజు, వెంకటేశులు అన్నదమ్ముల ఇల్లు ప్రక్క ప్రక్కనే కలవు. ఈ క్రమంలోనే మంగళవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఏడు మంది గుర్తి తెలియని వ్యక్తులు బులేర వాహనంలో వచ్చి ఇంటి బయట వున్న బాలరాజు పైన సీసాలు, రాళ్లతో దాడి చేసిన సంఘటన బుధవారం వెలుగు చూసింది.
ఈ ఘటన పైన బాలరాజు అన్న బాధితుడు గౌరమ్మ తోట వెంకటరమణ కుమారుడు , టిడిపి సీనియర్ కార్యకర్త, వెంకటేశులు బుధవారం



స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఈ ఘటన పైన పోలీస్ అధికారి పిఎస్ఐ, చిన్న రాయుడుకు ఫిర్యాదు చేశారు. కుందుర్పి వాసిలు బాలరాజు, వెంకటేశులు వ్యవసాయము, బేల్దారి వృత్తితో జీవిస్తున్నారు. నిన్నటి రాత్రి నా ఇంటి వద్ద మూడు నాలుగు చోట్ల 12 మేకలను కట్టివేసి బాలరాజు బయటనే నిద్రిస్తుండగా. ఏడు మంది గుర్తుతెలియని వ్యక్తులు బొలెరో వాహనంలో వచ్చి సీసాలు, రాళ్లతో దాడి చేశారు. ఈ దాడి ఘటనలో బాలరాజు కుడికాలకు తీవ్ర రక్త గాయం అయింది. వీరు పంచెకట్టు దరించి, సెట్టర్లు వేసుకుని ఆరు మంది ,ఒక ప్యాంటును ధరించి, బులేరా వాహనం తన ఇంటి వద్ద డ్రైవర్ రన్నింగ్లో నిలిపి దాడి చేశారని ఫిర్యాదులో వివరించారు. అనంతరం బాలరాజు పక్కనే ఉన్న ఇంటిలో నిద్రిస్తున్న వెంకటేష్ ను బయటకు రాకుండా తలుపులకు వారు గొల్లం పెట్టి బంధించారు. మీరు మా ఇంటి ముందు ఉన్న మేకలను చోరీ చేయడానికి యత్నం చేయడంతో తమ అప్రమత్తం కావడం వల్లే చోరీయత్నం భగ్నమై వెంటనే తప్పించుకొనేలా పరుగులు తీశారు వాహనంలోను. ఏదేమైనా అర్ధరాత్రి వేళ కాగా వీరిని తామ సమర్థవంతంగా ఎదురు దాడిని ఎదుర్కోలేక ప్రాణాపాయం జరగకుండా బయటపడ్డామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమపై దాడి చేసిన నిందితులను పోలీసులు గుర్తించి చట్టా రీత్యా చర్యలు తీసుకునేలా న్యాయం చేయాలని కోరారు. వెంటనే సంఘటన స్థలంలో పిఎస్ఐ, పోలీసులు సందర్శించి నిశితంగా పరిశీలించారు. బాధితులు జీ, వెంకటేశులు ఫిర్యాదు మేరకు పిఎస్ఐ, చిన్నరాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# పుట్టినరోజు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి దంపతులు



రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 25
తిరుపతికి చెందిన డాక్టర్ రమణారెడ్డి మనవడు పుట్టినరోజు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి వారి సతీమణి క ృష్ణమ్మ హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి వారిని ఆశీర్వదించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# టిడిపికి నమ్మిన బంటు ఉమ్మలరాజు సుబ్బరాజు..!!

- టిడిపి పార్టీ కోసం, టిడిపి కార్యకర్తల కోసం 24/7 పనిచేస్తున్న ఏకైక వ్యక్తి..!!
- పార్టీలో నీతికి, నిజాయితీకి, నమ్మినబంటు సుబ్బరాజు( స్వామి)



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ డిసెంబర్ 25 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఓబులవారిపల్లి మండలం బొమ్మవరం గ్రామం ఉమ్మల రాజు పిచ్చి రాజు కుటుంబం టిడిపికి గత 30 సంవత్సరాలుగా ఎల్లవేళలా కష్టపడుతూ కార్యకర్తలకు ఎటువంటి ఆపద వచ్చినా నేనున్నాను అంటూ ముందు వరుసలో ఉన్న ఏకైక వ్యక్తి తుమ్మల రాజు పిచ్చి రాజు కుమారుడు సుబ్బరాజు ఇటువంటి వారు పార్టీ కోసం పనిచేసిన అన్ని రోజులు పార్టీ బలోపేతనం అవ్వడం తథ్యం అంటూ తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు చెప్పుకొచ్చారు.

ఉమ్మల రాజు సుబ్బరాజు మర్యాదపూర్వకంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని కలవడం వారు ఆప్రాయంగా పలకరించి సానుకూలంగా స్పందించడం జరిగిందంటూ బొమ్మ వరం టిడిపి యువ నాయకుడు ఉమ్మల రాజు పిచ్చి రాజు కుమారుడు సుబ్బరాజు అలియాస్ స్వామి చెప్పుకొచ్చాడు..

# మండిపల్లికి కృతజ్ఞతలు తెలిపిన గాలివీటి సురేందర్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరమణలు



రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 25

రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కి గురువారం రామాపురం టిడిపి అధ్యక్షులు గాలివీటి సురేందర్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరమణ లుకృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల టిడిపి అధిష్టానం పార్లమెంట్ కమిటీలు ప్రకటించగా అందులో పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంపల వెంకటరమణ నియమితులయ్యారు. ఈ **సందర్భంగా** గురువారం రాయచోటి లోని టిడిపి పార్టీ కార్యాలయంలో లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కి రామాపురం టిడిపి అధ్యక్షులు గాలివీటి సురేందర్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరమణ లు శాలవ కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ **సందర్భంగా** లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో టిడిపిని బలోపేతం చేయాలని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి పార్టీని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవదర్శన్ రెడ్డి, కుమ్మరపల్లి టిడిపి నాయకులు నందలూరు కోటిరెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి రామకృష్ణ గౌడ్, కదిరి నరసింహులు, రామాపురం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పోశాల దర్బార్, నాయకులు పోశాల శ్రీనివాసులు, పో శాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# చిరుమామిళ్ళ మధుబాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొమెర సాంబ



జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 25

టీడీపీ సీనియర్ నాయకులు, పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ చిరుమామిళ్ళ మధుబాబు కి మాచర్ల పట్టణానికి చెందిన కొమెర సాంబ తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా సాంబ మాట్లాడుతూ...

ఆయన (మధుబాబు) ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయనపై ఉండాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఇమ్మడి రత్నాజీ.




జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 25 ద్వారకా తిరుమల.

ఏసుక్రీస్తు ప్రేమ దయ గుణాలు ప్రజలందరి జీవితాలకు మార్గదర్శకమని గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ అన్నారు. ద్వారకాతిరుమలలో సొసైటీ పెట్రోల్ బంకు వద్ద ఉన్న చర్చిలో పాస్టర్ యార్లపాటి రాజు ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా ఇమ్మడి రత్నాజీ హాజరై ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఏసుక్రీస్తు కృపతో క్రిస్మస్ పండగ నుండి రాబోయే 2026 లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ప్రార్థించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ అభివృద్ధి చెందాలన్నారు. క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పత్రిక విలేకరు పెద్దింటి సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ చంద్రశేఖర్, అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# దప్పు, గిన్నిస్ రికార్డుల పదాలకు బ్రేక్

## డాక్టరేట్, ఆల్ రౌండర్ అంటూ మరో అవతారం







జనసముద్రంన్యూస్,జమ్మికుంట (టౌన్) ప్రతినిధి: 25 డిసెంబర్

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో మొన్నటి వరకు డప్పు వాయిద్యంలో గిన్నిస్ రికార్డు అంటూ చెప్పుకుంటూ ఓ సైకోలా ప్రవర్తించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఎట్టకేలకు ఆ డప్పు వాయిద్యం, గజ్జె, గిన్నీస్ రికార్డు వంటి పదాలకు స్వస్థి పలకడం గమనార్హం. చదువుకున్నయువతకుపుస్తకాలు, పలకలు, పెన్నులు బహుకరించాల్సి ఉండాలి. నేడు యువతను మూఢవిశ్వాసాలతో, అంధాకారంలో నెట్టే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటు అని మహిళా సామాజిక కార్యకర్త రాం. పద్మ మరియు యువతీ, యువకులు, మేధావి వర్గాలు, ప్రశ్నించే గొంతుకలు, సామాజిక విశ్లేషకులు తమ తమ ఆవేదనను వెల్లడిస్తున్నాయి.

పదవ తరగతి వరకు పాఠ్యాంశం అంటే తెలువని వ్యక్తి డాక్టరేట్, ఆల్ రౌండర్ అంటూ వింత వింత వైఖరులతో వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది.

ఏది ఏమైనా యువత బడులకు వెళ్లి భవిష్యత్తు కు రాజమార్గాలు వేసుకోవాలని మహిళా సామాజిక కార్యకర్తలు రాం. పద్మ, మణెమ్మ, జ్యోతి, విమల తదితరులు కోరారు. అంబేద్కర్ చూపిన రాజమార్గంలో యువతీ యువకులు నడుచుకోవాలని హితబోధ చేశారు. హుజురాబాద్నియోజకవర్గంలోనిసైకో వ్యవహరించే తీరుతెన్నులను తీవ్రంగా మహిళా సామాజిక విశ్లేషకులు తప్పుపట్టారు.

మాదిగ జాతిలో మహోన్నత వ్యక్తులు ఉన్నారు. మాదిగ జాతికి కళంకితంగా వ్యవహరించే ఆ వ్యక్తి డాక్టరేట్, ఆల్ రౌండర్ అంటూ మరో అవతారం ఎత్తడం సిగ్గు చేటు గా మహిళా సామాజిక కార్యకర్తలు భావించారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

విలేఖరులు కావలెను
http://www.janasamudram.com
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
సంప్రదించండి..
9494184136

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి
9494184136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com